నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 16 మే 2023



మాఊరేం పాపం చేసింది.. మంచినీళ్లు ఇవ్వడం లేదు

నవతెలంగాణ-ఝరాసంగం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచినీరు తమ గ్రామాలకు రావడం లేదని.. తమ గ్రామాల ప్రజలు ఏ పాపం చేశారని ప్యారవరం, మేదపల్లి గ్రామాల సర్పంచులు సంజీవమ్మ, పరమేశ్వర్ పాటిల్ అధికారులపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఝరాసంగం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ఎంపీపీ దేవదాస్ అధ్యక్షతన ఎంపీడీవో సుజాత సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొట్టిపల్లి ఎంపీటీసీ సభ్యులు రాజు మాట్లాడుతూ.. బర్దిపూర్‌లో విద్యుత్ స్తంభాల కోసం పలుమార్లు అధికారులకు చెప్పినా.. పట్టించుకోవడం లేదని వెంటనే ఏర్పాటు చేయాలని సభా దష్టికి తీసుకొచ్చారు. అల్గోల్ నుండి ఎల్గోయి వరకు



రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈదులపల్లి ఎంపీటీసీ సభ్యులు శంకర్ పాటిల్ మాట్లాడుతూ తమ గ్రామం పరిధిలో ఉన్న చెరువు కబ్జాకు గురవుతుందని వెంటనే చర్యలు చేపట్టాలని సభా దష్టికి తీసుకొచ్చారు. ఉపాధి హామీ కూలీల డబ్బులు ప్రైవేటు బ్యాంకు అధికారులు చార్జీల కిందనే వసూలు చేస్తున్నారన్నారు. మండల అధికారులు ఎంపీటీసీలకు సరైన గౌరవం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ఎంపీపీ దేవదాస్ మాట్లాడుతూ.. అధికారులు సమయపాలన పాటించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ పనులు వెంటనే చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు వెలవడంతో చిన్నాచిత కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అన్నారు. వీటిని అదుపు చేయాలనిశాఖ అధికారులకు సూచించారు. గ్రామంలో డ్రైనేజీ పనులు పూర్తి అయి ఆరు నెలలు గడుస్తున్నా వార్డు బిల్లులు మాత్రం రావడంలేదని మండల కో ఆప్షన్ నెంబర్ ఇక్బాల్ జానీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సూపరిెంటెంట్ విటోబా,ఎంపీఓ లక్ష్మయ్య, ఎంపీటీసీలు సంగీత,ప్రవళిక, వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

నా ప్లాటు నుంచి విద్యుత్ లైన్‌ను తొలగించాలి

- ప్రజావాణిలో యువ న్యాయవాది విజ్ఞప్తి
- ఓ వెంచర్ యజమానితో కుమ్మక్కై తన ప్లాటు గుండా వెళ్లేలా లైన్ మార్చారని ఆరోపణ
- రూ. 20 లక్షల నష్టం జరిగిందని ఆవేదన



నవతెలంగాణ-మునిపల్లి

ఓ వెంచర్ యజమానికి లాభం చేకూర్చేలా తన ప్లాటు గుండా విద్యుత్ వైర్లు వెళ్లేలా లైన్ మార్చారని.. వెంటనే ఆ లైన్‌ను తొలగించి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని చిన్నచెల్మడ గ్రామానికి చెందిన చిప్పే వీరన్న అనే న్యాయవాది సోమవారం ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుదేరాలో సర్వే నంబరు 94 /2/3 2016లో 200 గజాల ఒక ప్లాటును తాను కొనుగోలు చేసినప్పుడు అక్కడ ఎలాంటి విద్యుత్ తీగలు లేవు అన్నారు. కానీ ఇటీవల ఒక వ్యక్తి రెండు ఎకరాల్లో ప్లాట్లు ఏర్పాటు చేయగా తన వెంచర్ దగ్గర నుంచి వెళ్ళిన విద్యుత్ తీగలను.. విద్యుత్ అధికారులు అక్రమంగా తన ప్లాట్‌లో నుంచి వెళ్లే విధంగా లైన్ మార్చారన్నారు. వెంచర్ యజమానితో విద్యుత్ శాఖ అధికారులు కుమ్మక్కై లైన్ మార్చారని ఆరోపించారు. దీంతో తాను ప్లాటు విక్రయించుకోలేపోతున్నా అని.. ఫలితంగా తనకు రూ.20 లక్షల నష్టం వచ్చిందని వాపోయాడు. విద్యుత్ శాఖ అధికారులు, లైన్మెన్ దస్తగిరి వెంచర్ యజమాని కర్దాస్ ప్రకాష్‌తో కుమ్మక్కై తనకు అన్యాయం చేశారన్నారు. ఈ విషయమై మండల స్థాయి నుండి జిల్లా స్థాయి విద్యుత్ శాఖ అధికారుల వరకు తీసుకెళ్లినప్పటికీ నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేసి విద్యుత్ లైన్ మార్చే విధంగా చర్యలు చేపట్టాలని వీరన్న కోరారు.

ఆత్మకూరులో పట్టాలిచ్చిన పేదలకు పొజిషన్ చూపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆత్మకూరు గ్రామంలో గతంలో పేదలకు ఇచ్చిన ఇండ్ల పట్టాలకు వెంటనే పొజిషన్ చూపించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. గతంలో ఆత్మకూరు గ్రామంలో ఇళ్ల పట్టాలు పేదలకు మంజూరు చేశారని.. గ్రామ శివారులోని సర్వే నంబర్ 170లో స్థల సేకరణ కూడా చేశారన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు పొజిషన్ చూయించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇండ్లు, ఇండస్థలాలు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలో కుటుంబాల సంఖ్య పెద్ద ఎత్తున పెరుగుతుందని వెంటనే గతంలో పట్టాలిచ్చిన వారందరికీ పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి. అశోక్, కే.రాజయ్య,గ్రామస్తులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవ తెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సత్వర పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ శరత్, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను వెంట వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జాప్యం చేయకుండా, ఎప్పటికప్పుడు వెంట వెంటనే ఆర్జీ దారుల విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు, రుణం మంజూరి, ఉద్యోగ కల్పన, ధరణి , తదితర సమస్యలపై పలువురు అర్జీదారులు విజ్ఞప్తులను కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణికి (42) దరఖాస్తులు రాగా, అందులో (12) రెవెన్యూ శాఖ కు సంబంధించినవని, (30) ఇతర శాఖలకు సంబంధించినవని తెలిపారు.ఈ సందర్భంగా హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడైన పోచయ్య కు ఇంటి స్థలం పట్టా సర్టిఫికెట్ ను కలెక్టర్ అందజేశారు. అదేవిధంగా రుద్రారం గ్రామానికి చెందిన పోచయ్య పిల్లలు దివ్యాంగులైన కుమారుడు సాయి ప్రసాద్, కూతురు చైతన్య లకు సంబంధించిన సదరం సర్టిఫికెట్ల ను పోచయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు,రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.







నవ తెలంగాణ కొండపాక: ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జిదారులు ఎంతో ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, వారి సమస్యలను విని మన పరిధిలో అవకాశం ఉన్న వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యం అని తెలిపారు. అర్జిదారుల నుండి తీసుకున్న ఫిర్యాదులు త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. భూసంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు మరియు ఇతరత్రా మొత్తం కలిపి 50 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ ఓ లక్ష్మి కిరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మెదక్ రూరల్: ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 68 వినతులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి 38 వినతులు, వివిధ శాఖలకు సంబంధించి మరో 30 వినతులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అప్పుడే ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. అనంతరం అధికారులతో వివిధ కార్యకమాలను సమీక్షిస్తూ గ్రామ పంచాయతీలకు సంబంధించి బిల్లులు క్లియర్ అయినందున మిగతా పనులు వేగిరం చేయాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం క్రింద అన్ని పనులు మొదలు పెట్టేలా సర్పంచులను, స్కూల్ మేనేజిమెంట్ కమిటీని ప్రోత్సహించాలని అన్నారు . వైకుంఠ ధామాలలో చేతి పంపుల ఏర్పాటు, మోటార్ల బిగింపు, విద్యుత్ సౌకర్యం కల్పించి అన్ని వినియోగంలో తెచ్చేలా జిల్లా పంచాయతీ, విద్యుత్ శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అదేవిధంగా మిగిలిపోయినా తెలంగాణాకు క్రీడా ప్రాంగణాలు సత్వరమే ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. మండలాలలో ఏర్పాటు చేస్తున్నసమావేశాలల్లో వివిధ పనుల పురోగతిని సమీక్షిస్తూ పనులు పరుగుపెట్టించాలని అన్నారు. ప్రతి మండల ప్రత్యేకాధికారి వారంలో కనీసం రెండు కంటి వెలుగు శిబిరాలను, మంగళ వారం ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సందర్శించి మెరుగ్గా శిబిరాలు నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. సోమవారం నుండి బుధవారం వరకు మండల స్థాయిలో నిర్వహించే సి.ఎం. కప్-2023 విజయవంతానికి కృషిచేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వానాకాలంలో రైతులకు ఎరువుల కొరత రాకుండా రేక్ పాయింట్ ద్వారా ఎరువుల రవాణా, గోదాములలో భద్రపర్చుటపై పర్యవేక్షణ చేస్తుండాలి జిల్లా వ్యవసాయాధికారి సూచించారు. రైతులు ఎఫ్.ఏ.క్యూ. నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా వ్యవసాయ విస్తరణాధికారులు అవగాహన కలిగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు వెంకట శైలేష్, శ్రీనివాస్, జయరాజ్, విజయ శేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి,, రాధాకిషన్, రజిని, విజయలక్ష్మి, ఆశా కుమారి, బ్రహ్మాజీ , ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

ఐఓసీ నిర్మాణ పనులలో వేగం పెంచాలి

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-మర్కుక్

మండల ఐఓసీ నిర్మాణ పనుల వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. సోమవారం మర్కుక్ మండల సమీకృత కార్యలయ సముదాయాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సదరు కాంట్రాక్టరుకు పలు సలహాలు, సూచనలు చేశారు. రూ.5 కోట్లతో మర్కుక్ మండల ఐఓసీ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఐఓసి చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఐఓసీ లలో కరెంట్ కనెక్షన్, సరిపడినన్ని వాటర్ ట్యాంక్ లు, సంపు నిర్మాణం, తాగునీటి కి మిషన్ భగీరథ సౌకర్యం కల్పించాలని నిర్మాణ ఏజెన్సీకు తెలిపారు.ఇంజనీరింగ్ అధికారులు తరచు పర్యవేక్షించాలన్నారు. కాంట్రాక్టర్ లు ఎక్కువ మొత్తంలో లేబర్ ని పెట్టుకుని నిర్ధిత గడువు లోపు నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ విజయేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, డిఈ ప్రభాకర్, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

ఐఓసీ బిల్డింగ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఐఓసీ బిల్డింగ్ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 కోట్ల వ్యయం తో నిర్మిస్తున్న ఈ భవనాన్ని కాంట్రాక్టర్ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మంచి నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ప్రజల తాకిడి ఎక్కువ ఉండనున్న నేపథ్యంలో నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ లాంటి ప్రతి ఒక్కటి నాణ్యతతో నిర్మించాలని తెలిపారు .అతి తొందరలో పనులు ముగించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అన్నారు. వారి వెంట స్థానిక ఎంపీపీ బాలేశం గౌడ్, ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి ,బిఆరెస్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు ఆర్డీవో విజయేందర్ రెడ్డి,పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్, డి ఈ ప్రభాకర్ ,పీర్లపల్లి సర్పంచ్ యదవరెడ్డి, వార్డ్ సభ్యులు మహేష్ తదితరులు ఉన్నారు.





సీఎం కప్ క్రీడలకు ప్రభుత్వ క్రీడా మైదానాలు పనికిరావా?





- క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- సీఎం కప్ క్రీడల నిర్వహణకు మోడల్ స్కూల్లో ఏర్పాట్లు
- లక్షలు వెచ్చించి నిర్మించిన క్రీడా మైదానాలు నిరుపయోగం

నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగ మేఘాల మీద గ్రామాలలో సర్పంచులపై ఒత్తిడి తెచ్చి క్రీడా మైదానాలను నిర్మాణం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 నుండి 17 వరకు అధికారికంగా నిర్వహించే సీఎం కప్ క్రీడలను మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో ఏర్పాటు చేయకుండా మోడల్ స్కూల్లో నిర్వహించడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో నాలుగు లక్షలు మంజూరు చేయడంతో మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు శంకుస్థాపనలు చేసి క్రీడా మైదానాలను నిర్మించారు. మండల కేంద్రంలో క్రీడా మైదానం నిరుపయోగంగా ఉంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో సీఎం కప్ క్రీడలు నిర్వహించకుండా అధికారులు మోడల్ స్కూల్లో నిర్వహించడంలో ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా మైదానాల పట్ల అధికారులకు నమ్మకం లేకనే మోడల్ స్కూల్లో సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమాచారం తెలుపకుండా క్రీడా పోటీలు

- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న యువకులు, ప్రజాప్రతినిధులు
- నామమంత్రంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని విమర్శలు



నవతెలంగాణ జగదేవపూర్

మండలంలోని తిగుల్ నర్సాపూర్, తీగుల్, జగదేపూర్ గ్రామాలలో సోమవారం క్రీడా పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని యువతి యువకులు సద్విని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్ గ్రామ సర్పంచ్ కొత్త లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు గ్రామ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసరావు, గాల్ రెడ్డి ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం లేకుండానే క్రీడా పోటీలు

క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచులు, ఎంపీటీసీలు, క్రీడాకారులకు సమాచారం ఇవ్వలేదని అధికారుల తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రీడా పోటీలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రీడలు నిర్వహించే చోట క్రీడాకారులకు కావాల్సిన ఎలాంటి వసతులు ఏర్పాటు చేయకుండానే క్రీడలు నిర్వహించి అధికారులు చేతులు దులిపేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అందరికీ సమాచారం అందించి తిరిగి క్రీడలు నిర్వహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

రేషన్ డీలర్ల సమస్య పరిష్కరించాలి

- తహసీల్దార్‌కు సమ్మె నోటీస్
- జూన్ 5లోగా సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె
- రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తొగుట

జూన్ 5లోగా రేషన్ డీలర్ల సమస్యలు పరిస్కారం చేయకుంటే సమ్మెకు వెళ్తామని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ జహీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 సంవత్సరాల క్రితం తెలంగాణ ఏర్పాటు అనంతరం సిఎం కెసిఆర్ రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటిస్తానని హామీ ఇచ్చ ఇప్పటి వరకు రెషన్ డీలర్ల ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. దీర్ఘకాలిక అపరి ష్కృత సమస్యలను పరిష్కరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర చౌకదార దుకాణాల జేఏ సీ ఆధ్వర్యంలో ఎప్రిల్ 20వ తేదీన సివిల్ సప్లై కమిషనర్ వినతి పత్రం అందించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 5లోగా రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల భాస్కర్ రెడ్డి, నారం రెడ్డి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు డిమాండ్లను పరిష్కారించకుంటే జూన్ 5 తేదీ నుండి సమ్మె బాట పట్టనున్నట్లు మర్కుక్ రేషన్ డీలర్ల సంఘం సభ్యులు తెలిపారు. సోమవారం మర్కుక్ రేషన్ డీలర్ల సమ్మె నోటీసును మర్కుక్ తహశీల్దారు భాగ్యరేఖకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మర్కుక్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గడీల కవిత బాలనర్సయ్య మాట్లాడుతూ రేషన్ డీలర్ల కు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన 22 డిమాడ్లను పరిష్కరించాలని కోరారు. గత తొమ్మిది ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ డీలర్లలకు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని నేటికి హామీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తంచేశారు.తమకు సంబంధించిన దీర్ఘకాలిక అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ డీలర్ సంఘం గౌవర అధ్యక్షులు మొర్సు పద్మ భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవులు,చంద్రకళ, నవీన్, శశి. గణేష్,వైకుంఠం, కృష్ణారెడ్డి, వెంకటేశం, చంద్రయ్య. తదితరులున్నారు.

నవతెలంగాణ-నంగునూరు: రేషన్ డీలర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తమరి ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి విన్నవించడానికి నంగునూరు మండలానికి చెందిన రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ దిలీప్ నాయక్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఘనపురం సాయిలు మాట్లాడుతూ జూన్ 5 లోపు గౌరవ వేతనం, ఇతర సమస్యలు పరిష్కరించని యెడల సమ్మెకు వెళ ్తామన్నారు. గత 9 సంవత్సరాల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి మాకు గౌరవ వేతనం ప్రకటిస్తానని హామీ ఇచ్చినా కూడా ఇప్పటి వరకు నెరవేరలేదన్నారు. రేషన్ డీలర్ల దీర్ఘకాలిక అపరిస్కృత సమస్యలన్నింటిని పరిష్కరించుటకు గత నెల 20న కమీషనర్ సివిల్ సప్లై అధికారులకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మారెడ్డి, రేషన్ డీలర్లు కోల యాదగిరి గౌడ్,నారోజు బ్రహ్మచారి,రాజేందర్, రవికుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: తమ దీర్ఘకాలిక అపరిష్కృతమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో జూన్ 5 నుండి నిరవధిక సమ్మె తలపెడతామని సోమవారం మండల కేంద్రంలోని తహసీల్‌లో నాయబ్ తహసీల్దార్ పార్థసారథికి రేషన్ డీలర్లు సమ్మె నోటీస్ అందజేశారు. రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసీ అదేశానుసారం సమ్మె నోటిస్ అందజేసామని ప్రభుత్వం స్పందించి రేషన్ డీలర్ల సమస్యల పరిష్కరించేల ప్రత్యేక చొరవ చూపాలని మండల రేషన్ డీలర్లు తెలిపారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్: ప్రభుత్వం రేషన్ డీలర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ అన్నారు. సోమవారం మండల రేషన్ డీలర్లతో కలిసి తహశీల్దార్ బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఏసీ పిలుపు మేరకు గజ్వేల్ మండల తహశీల్దార్‌ను కలసి వినతిపత్రం అందజేసమన్నారు. రేషన్ డీలర్ల సమస్యలను 5వ తేదీ లోపల పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు .లేని పక్షంలో నిరవధిక సమ్మె చేపట్టనున్నామని తెలిపారు. జూన్ 5 నుంచి రేషన్ షాపులు బంద్ చేసి సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ గత రెండు దఫాలుగా జరిగిన ఎన్నికల్లో రేషన్ డీలర్లకు సముచిత స్థానం కల్పిస్తామని మరిచారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రేషన్ డీలర్ల కు గౌరవ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు అజీజ్ గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి చెట్యాల రాజు, డివిజన్ కోశాధికారి వజీర్ ఖాన్, డివిజన్ ఉపాధ్యక్షులు గుజ్జ వెంకటేశం, సీనియర్ డీలర్లు కుమారస్వామి, నందకిషోర్, రవీందర్ రెడ్డి, వీరేశం, వ్యాసారం మనోజ్, నరసింగరావు, కొల్గూర్ నర్సింలు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, దాచారం నర్సింలు, లక్ష్మీ నరసయ్య, ప్రదీప్, రాంప్రసాద్, ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపాడు పి నర్సింలు, ఎర్రవల్లి డీలర్ నరేష్, సింగారం డీలర్ సయ్యద్ మతిన్, లక్ష్మపూర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.











ప్రయివేటు జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-చేర్యాల: సప్లమెంటరీ ఫీజులు అధికంగా వసూలు చేస్తున్న సిద్దిపేట జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలపై జిల్లా విద్యా శాఖ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం చూస్తే అధ్యాపకుల వేతనాల కోసం మాత్రమే పని చేస్తున్నారని,పట్టు మని 10 మంది విద్యార్థులు కూడా ఉత్తీర్ణత సాధించలేదని,సబ్జెక్ట్ లు సరిగా చెప్పని అధ్యాపకుల పైన జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, పట్టణ నాయకులు కందిరాజు, శంకర్, సాయి, గౌతమ్, మణికంఠ,చరణ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

నవ తెలంగాణ -దౌల్తాబాద్

బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని బాలల సంరక్షణ అధికారి చంద్రకళ అన్నారు. మండల పరిధిలోని ఇంద్రప్రియల్ గ్రామంలో ఆదివారం బాలివాహం జరిగిందని 1089 చరవాణికి సమాచారం అందించడంతో సోమవారం సంఘటనా స్థలానికి బాలల సంరక్షణ అధికార యంత్రాంగం చేరుకున్నారు. తుప్పతి రాజమణి రాజు దంపతుల కూతురు శిరీషకు గజ్వేల్ మండల పరిధిలోని పిలిచేడి గ్రామానికి చెందిన రవి అనే యువకునికి బాల్యవాహం జరిపించడం ఎంతవరకు సమంజసమని మండి పడ్డారు. వివాహాలు జరగడం వల్ల వాటి ద్వారా జరిగే అనర్థాల గురించి వివరించారు. శిరీష 9వ తరగతి పూర్తి చేసుకుని పదో తరగతికి వెళ్లే చిన్న పాపకు పెళ్లి చేయడం సరికాదని సూచించారు. నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులకు పోషించే శకి లేని పక్షంలో ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నతనంలో వివాహాలు జరిపించడం మూలంగా పెళ్లి చేసుకున్న అమ్మాయిలు శరీర ఎదుగుదల తగ్గిపోతుందన్నారు. అదే మాదిరిగా పుట్టబోయే బిడ్డ బలహీనురాలుగా పుట్టడంతో పాటు అనేక



రకమైన అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. అందుకోసం ప్రభుత్వం నిర్ధారించిన అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు వయసుకు పూర్తయిన తర్వాతనే వివాహం జరిపించాలన్నారు. లేనిపక్షంలో పెళ్లి చేసిన ఇరు వర్గాల తల్లిదండ్రులకు బాల్య వివాహ చట్టం ద్వారా కేసు నమోదు చేస్తామన్నారు. ఆదివారం వివాహం జరిగిన శిరీషను 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు బాలల సంరక్షణ ఆవరణలోనే ఉంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుప్రియల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ, బాలల పరిరక్షణ విభాగం ఎల్ సి పి ఓ శరత్ బాబు, కౌన్సిలర్ నర్సింలు, గ్రామ సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్, వార్డ్ మెంబర్స్ ఎంపీటీసీ మల్లేశం, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, ఏఎస్ఐ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సమాధులపై ప్రభుత్వ భవనాలు నిర్మించడం సిగ్గుచేటు



నవ తెలంగాణ కొండపాక

క్రైస్తవులకు చెందిన సమాధులపై ప్రభుత్వ భవనాలు నిర్మించడం సిగ్గుచేటని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మండిపడ్డారు. క్రైస్తవులకు చెందిన సమాధుల స్థలాన్ని తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రైస్తవులతో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని దుద్దెడ సమీపంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సర్వే నంబర్ 143/5/2 లోని 1 ఎకరం 10 గుంటలు క్రైస్తవుల సమాధుల కోసం 11 ఏళ్ల క్రితం సిద్దిపేట క్రిస్టియన్ అసోసియేషన్ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ మధ్యలో వెటర్నరీ కళాశాల కోసం ప్రభుత్వ స్థలాలతోపాటు సమాధులకు చెందిన స్థలాన్ని కూడా ప్రభుత్వం కబ్జా చేసి సమాధులను తొలగించిందని ఆరోపించారు. కార్యక్రమంలో పాస్టర్ మోజెస్ దారిపల్లి చంద్రం వేముల కుమార్ బి వైకుంఠం పి రమేష్ వెంకట్ నాగరాజు సత్యం గాబ్రియేలు బిక్షపతి సత్యనారాయణ సల్మాన్యోగో జార్జి శివ పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షుడు ఫయాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి


నవతెలంగాణ-గుమ్మడిదల



ఐకేపీ వీఓఏ లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో గత 29 రోజులుగా వీఓఏలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం వారితో కలిసి సాయిలు మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో డ్వాక్రా గ్రూపుల సమన్వయం, రుణాల మంజూరు, వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలలో వీవోఏలు అనేక పనులు నిర్వర్తిస్తున్నారన్నారు. అయినప్పటికీ వారికి రూ.3,900 వేతనం మాత్రమే వస్తున్నదని.. దీంతో బతుకుబండిని ఎలా లాగుతారని ప్రశ్నించారు. వారందరినీ వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

2



సంగారెడ్డి

మంగళవారం 16 మే 2023

బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో జరుగుతున్న బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం యాదవులు నిర్వహిస్తున్న బీరప్ప కామరాతి కళ్యాణో త్సవాలు గ్రామాలలో దైవభక్తిని చాటుతున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, సర్పంచ్ దోమాడుగు శంకర్, పాలకవర్గం సభ్యులు యాదవ సం ఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలోని 35వ వార్డులో కౌన్సిలర్ వీణా శ్రీనివాస్ అధ్వర్యంలో రూ.20 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్‌తో కలసి రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులు నాణ్యతతో జరగాలంటే ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. పట్టణాల అభివృద్ధిలో చింత ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగు విజయలక్ష్మి రవి అన్నారు. వార్డులో వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉండడంతో కాలనీ పెద్దలు చింత ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించి కచ్చితంగా నూతన వాటర్ ట్యాంక్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లతవిజేందర్ రెడ్డి, అక్కిం, బీఆర్ఎస్ నాయకులు, శేఖర్, ప్రభూ గౌడ్, లక్ష్మణ్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు..

మల్లినాథ సూరి యూనివర్సిటీ ఏర్పాటు పట్ల సీఎంకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-జిన్నారం

ఉమ్మడి మెదక్ జిల్లాలోని కొల్చారంలో మల్లినాథ సూరి సంస్కృతం విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తుండడం పట్ల బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన జిన్నారంలో విలేకరులతో మాట్లాడుతూ.. 14వ శతాబ్దానికి చెందిన కోలాచలం మల్లినాథ సూరి తెలుగు కవి, సంస్కృత పండితుడు విమర్శకుడు, మహా మహోపాధ్యాయుడిగా ప్రసిద్ధి పొందాడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 19 శాస్త్రాల్లో ప్రావీణ్యం గడించి విద్యాపారంగతుడిగా మహాభాస్యకర్తగా వెలుగుందిన మల్లినాథ సూరి పేరిట ఆయన స్వగ్రామం కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు అవుతుండడం అత్యంత సంతోషంగా ఉందన్నారు. వ్యాఖ్యాన చక్రవర్తిగా, వ్యాకరణం, తర్కం, మీమాంసం లాంటి శాస్త్రాల్లో పారంగతుడై 'పారావార పారీనుడు, లాంటి బిరుదులతో ప్రసిద్ధి పొందిన మహా విద్వాంసుడు మల్లినాథ సూరి పేరిట కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు అవుతుండడం పట్ల సీఎం కేసీఆర్ దార్శనికతకు, కవులు మహా విద్వాంసులకు, గొప్ప చరిత్ర పురుషులకు దక్కుతున్న మహా గౌరవం అంటూ సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జోగిపేట లో 29వ రోజకు వీవోఏల సమ్మె

నవతెలంగాణ-జోగిపేట



ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మె సోమవారానికి 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 29 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వము స్పందించక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండలాధ్యక్షులు మల్లయ్య, కార్యదర్శి ఆంజనేయులు కోశాధికారి విజయ, వీవోఏలు ఎం.అశోక్, బాలయ్య, అఫ్సర్, లాయక్ అలీ, అర్షియ, అనిత సువర్ణ, వీరమని, స్వప్న, సునీత, కవిత, లక్ష్మీ, చంద్రిక, బి అశోక్, వాసవి రేణుక తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప స్వామి జాతరలో కాటా సుధా శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని నల్లవల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప స్వామి జాతర మహోత్సవంలో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు, ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్, ఉప సర్పంచ్ బాషిరెడ్డి, శ్రవణ్, అజీజ్ ఖాన్, బాబు ఖాన్, శివ, మహిపాల్, భాస్కర్, ఆశయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని ఖాసింపూర్ గ్రామంలో శనివారం రాత్రి జరిగిన హనుమాన్ జన్మదిన మహోత్సవ వేడుకల్లో టీపీసీసీ నాయకులు వై.నరోత్తం పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎంపీపీ అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ఉధ్యక్షులు వి.రాములు,మాజీ ఎంపీటీసీ రాజు,మండల కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,నర్సింహ రెడ్డి, పి.నాగిశెట్టి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, తరుణ్, మల్లేశం, శ్రీనివాస్, అశోక్, రవీందర్, నర్సింహ రెడ్డి తదితరులున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు సంతోషకరం



నవతెలంగాణ-న్యాల్‌కల్

తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలో క్రీడా పోటీలు ప్రారంభించడం ఎంతో సంతోషకరమని.. ఈ పోటీలు యువకులకు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీపీ అంజమ్మ, ఎస్సై వినయ్ కుమార్ అన్నారు. హద్నూర్ ప్రభుత్వ పాఠశాల మైదానంలో సీఎం కప్పు పోటీలను ఎంపీపీ, స్థానిక సర్పంచ్, ఎంపీడీవోలతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని మండలంలోని యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హద్నూర్ సర్పంచ్ వీరమని రాజ్ కుమార్, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, ఎంఈఓ మారుతి రాథోడ్, సర్పంచ్లు బిఆర్ఎస్ నాయకులు పీటర్, చంద్రన్న, మైపాల్, షబ్బీర్ ఖాన్, పంచాయతీ సెక్రెటరీ నాగభూషణం , సంతోష్, తదితరులు యువకులు పాల్గొన్నారు.

బైక్ రిపేరింగ్ షాప్ ప్రారంభోత్సవంలో పులిమామిడి రాజు

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని నిజాంపూర్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బైక్ రిపేరింగ్ షాప్‌ను సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ పులి మామిడి రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. బైక్ పాయింట్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. కస్టమర్లకు మంచి నాణ్యమైన సేవలు అందిస్తూ బయట మార్కెట్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలన్నారు. మొదలుపెట్టిన వ్యాపారం దినదినాభివృద్ధి చెంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. పీఎంఆర్ యువసేన సభ్యులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి వివాహానికి కృష్ణారెడ్డి సాయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో గత 30 ఏండ్లుగా నివాసముంటున్న సాజిత్‌ది పేద కుటుంబం. అయితే ఇటీవలే ఆయన కుమార్తె వివాహం నిశ్చయం కాగా.. బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిని సాయం చేయాలని కోరాడు. దీంతో వెంటనే స్పందించి.. 50 కిలోల బాసుమతి బియ్యాన్ని సాజిత్‌కు కృష్ణారెడ్డి అందజేశారు. కులాలకు, మతాలకు అతీతంగా తాను సేవ చేస్తున్న విషయాన్ని మరో సారి గుర్తు చేశారు.

ట్యాబ్ ఎంట్రీలో జాప్యం చేయొద్దు

- ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీసం 20 మంది హమాలీలు ఉండాలి
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయడంతో పాటు ఏరోజుకారోజు ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పురోగతి పై సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. లోడ్ చేసిన ధాన్యమును రైస్ మిల్లులకు పంపుతున్న లారీ తో పాటు కొనుగోలు కేంద్ర ఇన్చార్జి ఫోటో దిగి అప్లోడ్ చేయాలని, ట్రక్ షీట్ రాయాలని సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఉండాలని, కనీసం 20 మంది హమాలీలు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెద్ద కొనుగోలు కేంద్రం అయినట్లైతే 40 మంది హమాలీలు ఉండాలని తెలిపారు. అవసరమై నన్ని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండాకాలమైన ప్పటికీ వర్షా కాలం లాగా అకాల వర్షాలు కురుస్తు న్నందున వాతావరణ హెచ్చరికల మేరకు ఎప్పటికప్పుడు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా, రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ శాఖ అధికా రులకు సూచించారు. కొన్ని రైస్ మిల్లులలో ధాన్యం దించు కోవడంలో జాప్యం చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు దృష్టికి తేగా, ఆయా రైస్ మిల్లులను తనిఖీ చేసి తగు చర్యలు చేపట్టాలని రెవిన్యూ డివిజనల్ అధికారులు తహసిల్దారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీలో జాప్యం చేయకుండా వెంట వెంటనే చేసేలా తగు చర్యలు చేపట్టాలని డిఆర్‌డిఓ, డిసిఓకు సూచించారు. రేపు (మంగళవారం) 12 గంటల లోపు 50 శాతం కన్నా తక్కువ ట్యాబ్ ఎంట్రీ చేసిన వారికి సంజాయిషీ మెమోలు జారీ చేయాలని సంబంధిత అధికా రులకు సూచించారు. కొత్తగా వచ్చిన టార్పాలిన్లను అన్ని కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయాలని మార్కెటింగ్ అధికారికి ఆదేశించారు. రైతుల ధాన్యం సజావుగా రైస్ మిల్లుకు చేరేవరకు ఆయా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు, కోపరేటివ్ సెక్రటరీలు, సం బంధిత అధికారులదని స్పష్టం చేశారు. ఆయా శాఖల అధికా రులు నిరంతరం పర్యవేక్షించా లన్నారు. రైతులకు సకాలంలో డబ్బులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సివిల్ సప్లై డిఎం కు సూచించారు. ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాల న్నారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వ రాదన్నారు. ఈ టెలికా న్ఫరెన్స్‌లో డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ వనజాత, సివి ల్ సప్లై డిఎం సుగుణ భాయ్, జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి, డిసిఓ, రెవిన్యూ డివిజనల్ అధికా రులు,తహశీల్దార్లు,ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.



తిరుమల దేవస్థానంలో నీలం మధు పూజలు

నవతెలంగాణ-జిన్నారం

పెండ్లి రోజు సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తిరుమల తిరుపతి దేవస్థానంలో కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకుని జిన్నారం మండలం నీలం మధు ముదిరాజ్ యువసేన ప్రతినిధి బృందంతో సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా ఎన్ఎంఆర్ యువసేన బృందం నీల మధు ముదిరాజ్ దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల ఎన్ఎంఆర్ యువసేన నాయకులు రాళ్లకత్వ సర్పంచ్ రమ మల్లేష్, గడ్డపోతారం వార్డ్ నెంబర్ మద్దూరు పటేల్ శివశంకర్ ఊట్ల నేత సుంకర బోయిన మహేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముంగి గ్రామానికి చెందిన సిద్దారెడ్డి పెండ్లి వేడుకలో తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం రేజింతల్ సిద్ధి వినాయక ఆల యంలో జరిగిన ఖలీల్‌పూర్‌బీఆర్ఎస్ గ్రామ నాయకులు





విట్టల్‌రెడ్డి కుమారుడి పెండ్లి వేడుకలో పాల్గొన్నారు. మంత్రి వెంట జహీరాబాద్ ఎమ్మెల్యే కె. మాణిక్‌రావ్, బీఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్, భాస్కర్, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, షకీల్, మిర్జాపూర్ (బి) వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానించిన జెడ్పీటీసీ..

కాగా వివాహ వేడుకకు హాజరైన మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ స్వప్నభాస్కర్ ఘనంగా సన్మానించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట

మండలానికి చెందిన 17 మంది లబ్దిదారులకు రూ.6,11,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సదాశివపేట క్యాంప్ ఆఫీస్‌లో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎంతో చేయూతనిస్తాయన్నారు. అనంతరం మండలంలోని ఇస్రుతాబాద్‌లో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. నాణ్యతా ప్రమాణాలతో భవనాన్ని నిర్మించుకోవాలని సర్పంచ్ రాములుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్య, ఎంపీడీవో పూజ, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ సుధీర్



రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, ఎంపిఎం నారాయణ, ఎంపీటీసీ సత్యనారాయణ, సర్పంచ్ల ఫోరం ప్రెసిడెంట్ మునిగే నవీన్, సర్పంచులు యేసయ్య, శ్రీహరి, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి, నల్లల కుమార్, దశరథ, అశోక్, సలావుద్దీన్, మాజీ సర్పంచ్లు మాణిక్, బాలరాజ్, నగేష్, రాజు, రాందాస్, నబి, మియా, సామెల్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయం



నవతెలంగాణ-రామచంద్రాపురం

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీలో గల శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా అభ్యున్నతి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. సేవాలాల్ ఆశయాల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనుల చిరకాల వాంఛను నెర వేర్చి, పరిపాలనలో వారిని భాగస్వాములను చేసిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నాగేష్, మున్సిపల్ కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, శ్రీశైలం, బాబ్జి, జ్యోతి శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.6 లక్షల విరాళం

నవతెలంగాణ-అమీన్‌పూర్

పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని లింగమయ్య కాలనీలో శ్రీ సిద్ధి వినాయక వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న సామాజిక భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ఆరు లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులకు స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీ మేరకు వడ్డెర సంగం సామాజిక



భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. అన్ని కుల సంఘాలకు సైతం ఇప్పటికే స్థలాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అతి త్వరలో వీటిని అందజేయున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, చంద్రశేఖర్, మల్లేష్, వడ్డెర సంఘం నాయకులు సాయిలు పాల్గొన్నారు.

నీటి బిల్లుల సమస్య పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతి నగర్ డివిజన్‌లో ఉన్న నీటి బిల్లుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి తెలిపారు. సోమవారం హఫీజ్‌పేట్‌లోని జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ రాజశేఖర్ తో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సమావేశమయ్యారు. మ్యాక్ సొసైటీ కాలనీలో పెండింగ్‌లో ఉన్న మంచినీటి బిల్లులకు ఒకేసారి సెటిల్ మెంట్, ఇంట్రస్ట్, పెనాల్టీ మరియు 20kl ఉచిత మంచినీటి బిల్లు పై ఇటీవల ఎం.డి దనకిషోర్ ఆదేశించగా.. వాటిని త్వరగా మాఫీ చేసి సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. ఇంట్రెస్ట్ మరియు డిసెంబర్ 2020 నుంచి వచ్చిన నీటి బిల్లు మాఫీ చేయడం జరుగుతుంది అని అన్నారు. అలాగే భారతీనగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఐజి, మ్యాక్ సొసైటీ కాలనీలలో ప్రస్తుతం బల్క్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిని వ్యక్తిగత కాన్ నంబర్ గా మార్చి నీటిని సరఫరా చేయాలన్నారు కార్పొరేటర్ విన్నవించారు. జలమండలి జి.ఎం సమాధానమిస్తూ అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి రాజేందర్, శివ కృష్ణ, జనార్ధన్, సుబ్రహ్మణ్యం మ్యాక్ సొసైటీ కాలనీ డైరెక్టర్లు పాపయ్య, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్

నవతెలంగాణ-రామచంద్రాపురం

గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా బీహెచ్ఈఎల్ జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 15, 16, 17 తేదీలలో ప్రతి మండలంలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామం నుండి ప్రతిభ కలిగిన క్రీడాకారులతో టీంలను ఏర్పాటు చేసి మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. మండల స్థాయిలో రాణించిన వారిని జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసే అవకాశం ఉండడంతో తమ ప్రతిభను చాటేందుకు



యువతకు మంచి అవకాశమన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, రామచంద్రాపురం తాసిల్దార్ జయరాములు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నగేష్, పరమేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, శ్రీశైలం, క్రీడాకారులు పాల్గొన్నారు.

సోదర భావాన్ని పెంపొందించేందుకే క్రీడా పోటీలు



నవతెలంగాణ-జహీరాబాద్

గ్రామాల్లో సోదర భావాన్ని పెంపొందించేందుకే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు జహీరాబాద్ పట్టణంలోని టీఎస్ ఆర్డబ్ల్యూఎస్ గర్ల్స్ రంజోల్ స్కూల్‌లో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కప్ క్రీడల నిర్వహణకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.3.60కోట్లు మంజూరు చేశారన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 2 శాతం, ఉన్నత విద్యాభ్యాసం కోసం 0.5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 22న జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. 29న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సీఎం కప్ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – క్రీడల శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆరర్ ఆదేశాలతో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దాదాపు 19 వేల గ్రామాలు, పట్టణాల్లో క్రీడా ప్రాంగణాలను నిర్మించామన్నారు. ఇప్పటికే 15 వేల పై చిలుకు క్రీడా ప్రాంగణాలను పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాలకల్ జడ్పీటీసీ స్వప్న భాస్కర్, ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహియుద్దీన్, బీఆర్ఎస్ జహీరాబాద్ మండలాధ్యక్షులు రాములు యాదవ్, ఇప్పెపల్లీ పీఏసీఎస్ చైర్మెన్ దాసరి మచ్చేందర్, మొగుడంపల్లీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, ఎంపీటీసీ లు సంపత్ కుమార్, బాస్వరజ్, తట్టు నారాయణ, సర్పంచ్‌లు విజయ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పర్షరం, నాయకులు బసిత్, అమిత్, నర్సింలు పాటిల్, వినోద్, పర్వేజ్, శివప్పా, తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి

అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో భాగంగా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాటాడుతూ.. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే పర్మిషన్ లేకుండా స్కూల్ ప్రారంభించి.. ఇష్టాను సారంగా ప్రచార ఆర్భాటాలు చేస్తూ తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్నాయన్నారు. సంగారెడ్డిలో ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో సైనాప్ ఇంటర్నేషనల్, సం యుక్త ఇంటర్నేషనల్ స్కూల్ జీవో నెంబర్1, 91 ప్రకారం నిబంధనాలు పాటించకుండా ఫ్లెక్సీలు, ఇంటింటికి కరపత్రాల ప్రచారం, మైకులతో రకరకాలుగా ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారన్నారు. వెంటనే వాటిపై చర్యలు తీసుకోనీ సీజ్ చేయాలన్నారు. చైతన్య, నారాయణ, రావుస్, మాస్టర్ మైండ్, స్కూళ్లకు 7,8, తరగతుల వరకే పర్మిషన్ ఉన్నప్పటికీ.. మిగతా తొమ్మిది, పదో



తరగతిలో కూడా ఫీజు ల కోసం ఆశపడి ఇతర బ్రాంచ్ పాఠశాలల నుండి పరీక్షలు రాపిస్తున్నారన్నారు. ఇలా చేయడంతోనే జహీరాబాద్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌కి చెందిన 8 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయలేకపోయారన్నారు. ఇలాంటి ఘటనలతో విద్యార్థులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉన్నతాధికారులు విద్యాసంస్థలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న స్కూల్‌లపై కఠిన చర్యలు తీసుకొని సీజ్ చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, పుండ్లిక్, సంతోష్ రెడ్డి ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో జిల్లా ప్రాజెక్ట్ అధికారి తనిఖీ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కొత్తపల్లి, కానుకుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జయ శ్రీరాజ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జయశ్రీరాజ్ మాట్లాడుతూ.. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశానుసారం.. ప్రతి కేంద్రంలో సరిపడా హమాలీలు ఉండేలా సెంటర్ నిర్వాహకులు చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించి రైతుల వివరాలు ట్యాబ్ ఎంట్రీ నమోదు చేయాలని సూచించారు. కేంద్రం పుస్తకాలను రోజూ వారీగా నమోదు చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారి సూచనల మేరకు రైతులకు టోకెన్ ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులందరూ ధాన్యాన్ని ఆరబెట్టి ప్యాడి క్లీనర్‌లో వేసి కేంద్రానికి తీసుకురావాలన్నారు. రవాణా సమస్యలు, మిల్లర్ల సమస్యలు గోనె సంచుల సమస్యలు ఉంటే.. మండల జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఏర్పాటు చేసినప్పటినుండి సోమవారం వరకు కొత్తపల్లిలో 09 మంది రైతుల నుండి 470 క్వింటాళ్లు, కానుకుంటలో 1068.40 క్వింటాళ్ళ ధాన్యాన్ని కొనుగులు చేశారన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శివకుమార్, మెహరునిస, కృష్ణ సీసీ లు,అఖిల, జయమ్మ , రత్న కేంద్రాల నిర్వాహకులు తదితర సిబ్బంది ఉన్నారు.

రేజింతల్ ఆలయాన్ని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు జడ్జి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయాన్ని కర్ణాటక హైకోర్టు జడ్జి హెచ్.సంజీవ్‌కుమార్ కుటుంబ సమేతగా సోమవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక హారతితో, వేదమంత్రాలతో ఆలయ అర్చకులు కుంకుమ పసుపు సమర్పించి పూజలు చేశారు. అనంతరం ఆయన్ను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.





నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పీసీసీ మెంబర్ మామిళ్ళ ఆంజనేయులు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

రామాయంపేటను రెవెన్యు డివిజన్ కోసం ఈ నెల 17న నిర్వహించే భారీ నిరసన కార్యక్రాన్ని విజయవంతం చేయాలని పీసీసీ మెంబర్ మామిల్ల ఆంజనేయులు అన్నారు. ఈ నెల 17న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రామాయంపేట రెవెన్యు డివిజన్ కోసం నిర్వహించే భారీ నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, విద్యార్థులు, మేధావులు, వ్యాపారస్తులు, కళాకారులు, అన్ని రంగాల వారు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్ రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ అధ్యాత్మికతను అలవర్చుకోవాలి

శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్త



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక భావనతో మెలగాలని దాంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్త సూచించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో పురాతనమైన హనుమాన్ దేవాలయాన్ని పునర్నిర్మించేందుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణానికై రూ. 51 వేలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్ జన్మదినోత్సవంను ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న విలేఖరులకు ప్రమాదాల నుంచి రక్షణగా ఉండేందుకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, నాయకులు నర్సింలు, మైసయ్యలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రేషన్ లేక పరేషాన్

15 రోజులు అవుతున్న రేషన్ బియ్యం రాలేదు
కూలీలు బతికేదెట్ల ?
ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సామాన్య ప్రజలు వ్యవసాయ కూలీలు, అడ్డ కూలీలు బతకడం కోసం ప్రవేశపెట్టిన పథకమే ప్రజా పంపిణీ వ్యవస్థ. దాని ద్వారా బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేస్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగానే బియ్యం పంపిణీ చేస్తున్నది. ప్రతిపేదవారు రేషన్ షాపుల ద్వారా వచ్చే బియ్యం మీదనే ఆధారపడి బతుకుతున్నారు, 15 రోజుల నుంచి రేషన్ లేక పేద ప్రజలు పరేషాన్ అవుతున్నారు. కిరాణా షాపులలో బియ్యం కొనాలంటే దుఃఖం వస్తుందనీ రూ.30 లకు కిలో బియ్యం పొద్దంతా పనిచేస్తెనే బియ్యము కొనాలంటే ఇబ్బందిగా ఏర్పడుతుందని నిజాంపేట మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు బియ్యము పంపిణీ చేయడంలో విఫలమైందని పలువురు ఆరోపిస్తున్నారు. అడ్డా కూలీలను వ్యవసాయ కూలీలను ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వం వెంటనే రేషన్ బియ్యం త్వరగా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని నిజాంపేట మండల ప్రజలు వేడుకుంటున్నారు

సరుకుల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యం



కొండేరు ప్రభాకర్, నిజాంపేట

ప్రతి నెల 4వ తారీకు పంపిణీ చేయవలసిన రేషన్ సరుకులను నేటికీ పంపిణీ చేయకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికీ 15 రోజులవుతున్న రేషన్ సరుకులు పంపకపోవడమేమిటని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పంపించవలసిన సరుకులను వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం



నవతెలంగాణ-వెల్దుర్తి

జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాసాయిపేట మండలం రామంతపూర్ తాండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ప్రతి సంవత్సరంలాగే ఈ వేసవి కాలంలో విద్యార్థులతో సృజనాత్మకత నైపుణ్యాలు పెంపొందించేలా వేసవి శిక్షణ తరగతులను సోమవారం నిర్వహించారని జిఎంఆర్ పోచంపల్లి ఎక్స్ప్రెస్ హైవే ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ అన్నారు కథలు పద్యాలు చిత్రలేఖనం అర్థమెటిక్ రీజనింగ్ హిందీ స్పోకెన్ ఇంగ్లీష్ చేతిరాత వంటి వంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఫౌండేషన్ ఇంచార్జి శ్రీనివాస్ తెలిపారు శిక్షణకు అవసరమైన పుస్తకాలను స్టేషనరీ సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి పఠనా శక్తి పెంపొందించుకోవాలన్నారు. వేసవిలో సమయాన్ని వృధా చేయకుండా శిబిరంలో నేర్పించి అంశాలన్నీ శ్రద్ధగా నేర్చుకోవాలని తెలపడం జరిగింది. విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఫౌండేషన్ వాలంటీర్ శాంతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ ప్రవీణ్ కుమార్ సతీష్ కుమార్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

9 మంది నిందితుల రిమాండ్



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన ఇంబడి సత్తవ్వ మంతాత్రాలు చేస్తుందనే నేపథంతో అదే గ్రామానికి చెందిన 9 మంది కొట్టి డీజిల్ పోసి చంపే ప్రయత్నం చేశారని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కేసులో వీరబోయిన అలమంద, వీరబోయిన శ్రీశైలం, ఎడ్ల బాల్ రెడ్డి, వీరబోయిన భూమయ్య, వీరబోయిన కుమార్, బిజ్జ మహేందర్ ,వీరబోయిన అంజయ్య గొల్ల మల్లయ్య,గెల్లు రవిలను అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

సమావేశంలో వాడి వేడి చర్చలు

టేక్మాల్ సర్పంచ్ సుప్రజా భాస్కర్



నవ తెలంగాణ-టేక్మాల్

అధికారులు రారు సమస్యలు పరిష్కారం కావు అయినా సమావేశాలు నిర్వహిస్తాం, ఇది మండల సర్వసభ్య సమావేశం తీరు అని టేక్మాల్ సర్పంచ్ భాస్కర్ అన్నారు. గత సమావేశంలో అనేక సమస్యలు పలు శాఖలు అధికారులపై తీసుకువచ్చినా ఆ సమస్యలు నేటి వరకు పరిష్కారం కాలేవని ఆమె ఎద్దేవా చేశారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కలను నాటినప్పటికిని అధికారులు, విద్యుత్ వైర్లకు అడ్డుగా వస్తున్నాయని కొమ్మలు నరకాల్సిన అధికారులు చెట్లని నరికి వేస్తున్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని పర్యవేక్షించే వారు లేకపోయారని వెంకటాపూర్ సర్పంచ్ లచ్చ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీళు గ్రామాలకు సక్రమంగా రావడం లేదని, చెప్పారు. వాటర్ పైప్ లైన్ లీక్ అయినప్పటికిని మరమ్మతులు చేయడంలో జాప్యం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఒక క్వింటాలకు 10 కిలోల తరుగు తీసి వేస్తున్నారని ఇది రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎంపీటీసీ నిమ్మ వాని అన్నారు. విద్యుత్ అధికారులు లంచాలు తీసుకోకుండా ఏ పని చేయడం లేదని జిల్లా కోఆప్షన్ సభ్యులు ఆరోపించారు. అధికారుల తీరు మారకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని, ఎంపీపీ చింత స్వప్న రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

అందుబాటులో పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలు

మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి



నవతెలంగాణ-కొల్చారం : మండలంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో పచ్చి రొట్టె, ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి సోమవారం తెలిపారు. ఇందులో భాగంగా జనుములు 30 కిలోల బస్తా రూ.843, జీలుగ బస్తా 40కిలోలు రూ.1225 ఉంటుందని తెలిపారు. కావలసిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు మొబైల్ నెంబర్ తీసుకుని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-నిజాంపేట : బదిలీపై పాపన్నపేటకు వెళ్తున్న నిజాంపేట మండల డిప్యూటీ తహసిల్దార్ గంగా ప్రసాద్‌కు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులు అధికారులు తోటి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ ఐ గంగాధర్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బంది,సుమతి,శ్వేత, ఎం శ్వేత ,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,రవి,రోజా,వీఆర్ఏలు యేసుమని ,తిరుమలయ్య ,అర్జున్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి వివాహానికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన సయ్యద్ మొహమ్మది కూతురు హజారా బేగం వివాహానికి. సోమవారం జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ శివంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు , ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, నాయకులు నజీర్ ,సలీం ,తదితరులు ఉన్నారు.

గ్రామీణ యువతను క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి















నవ తెలంగాణ-నర్సాపూర్

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డిలు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని అల్లూరి గిరిజన గురుకుల పాఠశాలలో మండల స్థాయి 2023 సీఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పిటిసి బబ్యా నాయక్ ,ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గోర్రె వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంఈఓ బుచ్చా నాయక్, ఎంపీడీవో మార్టిన్ లూథర్, బి ఆర్ ఎస్ నాయకులు భోగ చంద్రశేఖర్ , పంబళ్ల బిక్షపతి, కృపాచారి పెద్ద చింతకుంట సర్పంచ్ శివకుమార్ దితరులు ఉన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : గ్రామీణ స్థాయిలో యువతను క్రీడలలో ప్రోత్సహించేందుకు గ్రామగ్రామాన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నట్టు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. గ్రామగ్రామాన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడలపై ఆసక్తిని పెంచుతున్నట్టు తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉన్నత ప్రతిభను ప్రదర్శించి మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, తహశీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, నాయకులు పొట్టొల్ల వెంకట్‌గౌడ్, చెట్లగౌరారం ఉపసర్పంచ్ శ్రీహరిగౌడ్, కోనాయిపల్లి ఉపసర్పంచ్ మన్నె ధర్మేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, నరాల పెంటయ్య, చింతల ఆనంద్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు ఆధ్వర్యంలో కబడ్డీ అటకు టాస్ వేసి కబడ్డీపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువకులకు కూడా మంచి ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యవంతంగా ఉండడానికి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఇన్చార్జి ఎంపిఓవెంకట నరసింహారెడ్డి, ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ వినయ్, ఎంపిటిసి బాల్రెడ్డి, పీటీలు లింగం, ఆశ వర్కర్ అనిత, రమేష్, బిఆర్ఎస్ నాయకులు దయాకర్, లక్ష్మణ్ గౌడ్, పంగరాజు, లక్ష్మీ నర్సింలు, ధర్మారెడ్డి, నాయిని లక్ష్మణ్, ఉపాధ్యాయులు నవీన్ రత్నాకర్, శ్రీకాంత్, ఉమామహేశ్వర్, విఠల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం క్రీడా పోటీలను సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని రాబోయే తరం విద్యార్థులదే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి జిల్లాలో ఈ పోటీలను నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశి ప్రభ ,ఏపీవో శ్యామ్, వైస్ ఎంపీపీ విశ్వాంబర్ స్వామి, సొసైటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గా రెడ్డి, సీనియర్ నాయకులు ముకుంద రెడ్డి, ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, సర్పంచులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట : క్రీడలతోనే మనిషికి ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు, సోమవారం సీఎం కప్ క్రీడోత్సవాలను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పభుత్వ లక్ష్యం మేరకు యువకులు స్పందిస్తూ క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఎంపీడీవో రఫిక్ ఉన్నిస్తా మాట్లాడుతూ ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మెమొంటోలు అందజేసి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు పంపించడం జరుగుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు నాయకులు సురేష్ గౌడ్, జిల్లా డిఎస్ఓ నాగరాజు ఎంపిటిసి సభ్యులు దత్తు సుభాష్ గౌడ్, దామోదర్, జిల్లా పిఆర్టియు గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి మండల ఎఫ్ ఎల్ ఎన్ నూడల అధికారి విజయకుమార్ చీలపల్లి సర్పంచ్ ప్రకాష్, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటామని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణ తెలంగాణ క్రీడ ప్రాంగణంలో సీఎం కప్ టోర్నమెంట్‌ను సోమవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ప్రారంభించారు. చేగుంట, వడియారం, ఇబ్రహీంపూర్, వల్లభాపూర్, రాంపూర్,చందాయిపేట్, రెడ్డిపల్లి, మక్కరాజ్పేట్ 8 జట్లు పాల్గొనగా వడియారం, ఇబ్రహీంపూర్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వడియారం జట్టు విజేతగా నిలిచింది. ప్రతిభ చూపిన పది మంది క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనుటకు ఎంపిక చేశారు. వీరి నుండి వడియారం గ్రామానికి చెందిన రాహుల్ కెప్టెన్ గా ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన నవీన్ వైస్ కెప్టెన్ గా నిజాం, స్వామి, రాజు, రియాజ్, శ్రీధర్, స్వామి, నవాజ్, మహేష్ మండల జట్టుకి ఎంపికైనారు. అంతకు ముందు ముఖ్య అతిథిగా పాల్గొన్న చేగుంట యం.పి.పి మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకురులు క్రీడా స్ఫూర్తితో పాల్గొని చేగుంటకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద మేరీ, సువర్ణ, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి, చేగుంట జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయుడు రమేష్,కోచ్ కర్ణం గణేష్, పిడీలు నాగరాజు, శారద, మంజుల, గోవర్ధన్, నరేష్, వివిధ గ్రామాల జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మూడు రోజులు జరిగే సీఎం కప్ 2023 ఎంపీపీ చిందం సబితా రవీందర్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ యువత ఆటలలో చురుగ్గా పాల్గొనాలని యువత మీదనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. చెడు వ్యసనాలకు లోను కాకుండా వ్యాయామంతో పాటు క్రీడలలో పాల్గొని మంచి ఆరోగ్యాలతో ఉండాలన్నారు. క్రీడా పోటీలలో పాల్గొంటున్న అందరూ బాగా ఆడి మండలానికి మంచి పేరును తీసుకురావాలన్నారు. వాలీ బాల్ పోటీలకు మండల వ్యాప్తంగా 9 టీం లు పాల్గొన్నాయి. వల్లూరు గ్రామ టీం వరుసగా 4 మ్యాచులు గెలుచుకొని జిల్లా స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. 16న కబడ్డీ పోటీలను నిర్వహించనున్నామన్నారు. 17న ఖోఖో పోటీలు ఉంటాయన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద మేరీ, ఎంపీఓ సతీష్, జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు, సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, పాఠశాల పిటిఈ లతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు వారి నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం మాసాయిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను స్థానిక సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వెల్దుర్తి సర్పంచి అమ్ముద భాగ్యలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడా మైదానంలో ఒలంపిక్ ఫైర్‌తో జ్యోతి ప్రజ్వలన చేశారు. జెండా ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. యువతీ యువకులు సీఎం కప్పు పోటీలో పాల్గొనేందుకు వచ్చిన వారిని అభినందించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు శరీరక శ్రమతో కూడిన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆయా గ్రామాల పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తహసీల్దార్ మాలతి నాగవర్ధన్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ వెల్దుర్తి ఎస్ఐ మధుసూదన్ గౌడ్ ఎంపీటీసీలు సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సాధారణ సర్వసభ్య సమావేశం

సమావేశానికి హాజరుకాని సర్పంచులు ఎంపీటీసీలు
బదిలీపై వెళ్లిన ఎంపీడీవోకు సన్మానం




నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. నిజాంపేట మండలంలో 14 మంది సర్పంచులకు కేవలం ఇద్దరు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. 8 మంది ఎంపీటీసీలకు 3 మాత్రమే హాజరయ్యారు. సమావేశాలలో ప్రజల సమస్యలను చర్చించవలసిన సర్పంచులు సమావేశానికి హాజరు కాకపోవడమేమిటని పలువురు ప్రశ్నించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రావిపల్లి అమర సేనా రెడ్డి పలు శాఖల అధికారులను వారు చేసే పనులపై నిలదీశారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల విషయంలో గ్రామీణ ప్రజలకు చేరవేయడంలో విఫలమయ్యారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వము ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఎంపీడీవో వెంకటలక్ష్మిని అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఆర్ ఐ గంగాధర్ గౌడ్, చల్మెడ సర్పంచి నరసింహారెడ్డి, ఎంపీటీసీ బాల్రెడ్డి, నందిగామ ఎంపీటీసీ లద్ద సురేష్, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, పంచాయతీరాజ్ ఏఈ శరత్ పవర్, పిహెచ్సి డాక్టర్ హరిప్రియ, ఏపిఎం వెంకట్ స్వామి , పిఏసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, ఐసిడిఎస్ లక్ష్మి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల కళ.. సాకారానికి శ్రీకారం

సంస్కృత విశ్వవిద్యాలయం కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ- కొల్చారం

ఎన్నో ఏళ్ల కల సాకారానికి శ్రీకారం కాబోతుందని, అందుకు మండల ప్రజలు అన్ని విధాల సహకరించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్చారంలో మహాకవి మల్లినాథ సూరి సంస్కృత విశ్వవిద్యాలయం నిర్మాణం కోసం అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అనంతరం జైన దేవాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహాకవి మల్లీనాథ సూరి కొల్చారం గ్రామంలో జన్మించడం అదృష్టంగా భావించాలన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మ స్థలమైన కొల్చారం గ్రామంలో సంస్కృత విశ్వ విద్యాలయం నిర్మించాలని భావించినట్లు తెలిపారు. ఇందుకోసం దాదాపు 30 ఎకరాల విస్తీర్ణం గల భూమి అవసరం ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా కొల్చారం గ్రామ శివారులో గల మెదక్- నర్సాపూర్ ప్రధాన రహదారిని ఆనుకుని బార్ నంబర్ సమీపంలోని ప్రభుత్వ భూమిని అలాగే పోలీస్ స్టేషన్ సమీపంలో గల ప్రభుత్వ భూమిని తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, ఆర్ఐ ప్రభాకర్, సర్వేయర్ మొగులయ్యతో కలిసి రెండు చోట్ల అసైన్డ్ భూములను పరిశీలించారు. అనంతరం క్షేత్రస్థాయి నుంచి ఎమ్మెల్యే మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను అలాగే మెదక్ ఆర్డీవో సాయిరాంలతో ఫోన్‌లో మాట్లాడి అనుకూలమైన స్థలాన్ని త్వరలోనే ఎంపిక చేయాలని సూచించారు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు వైభవసభలు నిర్వహించి వేద పాఠశాలను నిర్మిస్తామని హామీలు ఇచ్చి మర్చిపోయారన్నారు. రాష్ట్ర సాధనలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సాహిత్యంలో ఏళ్ల నాటి కల సహకారం కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గోర్రె వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పిటిసి మేఘమాల సంతోష్, గ్రామ సర్పంచ్ కరెంటు ఉమా రాజా గౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్న గారి శేఖర్, మండల యూత్ అధ్యక్షులు సంతోష్ రావు, బీఆర్ఎస్ నాయకులు రవితేజ రెడ్డి, కరోబార్ వడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ చెన్నయ్య పాల్గొన్నారు.

స్థాయిని మరచి మాట్లాడుతున్న మురళీధర్ యాదవ్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిని విమర్శించే స్థాయి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌కు లేదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ ,పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతిలు నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గా మురళీ యాదవ్ ను చేసేందుకు కౌన్సిలర్లకు ఇష్టం లేకపోయినా ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు కలుగజేసుకుని కౌన్సిలర్లను ఒప్పించి ఆయనను మున్సిపల్ చైర్మన్‌గా చేశారన్నారు. ప్రస్తుతం మురళీధర్ యాదవ్ మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారంటే ఎమ్మెల్యే మదన్ రెడ్డి ,మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి లు పెట్టిన బిక్ష అన్నారు. అటువంటి వారిని మురళీధర్ యాదవ్ ఆయన స్థాయిని మరిచి విమర్శించడం సరికాదు అన్నారు. మురళీధర్ యాదవ్ బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్న సమయంలో ఇండోర్ స్టేడియం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇకమీదట ఎమ్మెల్యే మదన్ రెడ్డిని, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్సింగ్ నాయక్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రావడం ఖాయం

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజల సమస్యలు కచ్చితంగా తీరుస్తామని దుబ్బాక నియోజకవర్గం చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆత్మగౌరయాత్రలో భాగంగా 64వ రోజున సోమవారం చేగుంట గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీడీ కార్మికులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ పది సంవత్సరాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దుబ్బాక నియోజకవర్గం లోని చేగుంట మండలం ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు ఏ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇంట్లో ఎంత మంది వృద్ధులు ఉన్నా అందరికీ పింఛన్ ఇస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామన్నారు. ప్రజలందరూ ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తమను గెలిపిస్తే ఖచ్చితంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ. సీనియర్ నాయకులు వడ్ల నవీన్, కాశబోయిన శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు, కొండి శ్రీనివాస్, ఫిష్ వెంకటి, పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో ముస్లిమ్ మైనారిటీల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు సోమవారం నార్సింగి జెడ్పీటీసీ బాణపురం కృష్ణా రెడ్డి రూ.10 లక్షల విలువ చేసే ప్రొసీడింగ్‌ను జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ కమ్యూనిటీ, మైనారిటీ సోదరుల కోరిక మేరకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్సీ ఫరూక్ హుస్సేన్ కొద్ది రోజుల క్రితం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రాభించారన్నారు. ఆ పనులకు సంభందించి రూ.10 లక్షలు మంజూరు చేశారన్నారి తెలిపారు. మౌలిక సదుపాయాల లో భాగంగా మండలంలో అన్ని సంఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిగిందని, ముస్లిమ్ మైనారిటీ కమ్యూనిటీ హాల్ ఒక్కటే మిగిలి ఉన్నదని, అది కూడా పూర్తి అవుతున్నందుకు సంతోషిస్తున్నానన్నారు. డబ్బులు మంజూరు చేసి నందుకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్సీ ఫరూక్ హుస్సేన్, హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తో పాటు ఎంపిపి సబితా రవీందర్,వైస్ ఎంపిపి సుజాత శంకర్, ఎంపీటీసీ లు సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు ఫరీద్, జమీర్, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు లింగా రెడీ, పీఏసిఎస్ చైర్మన్ శంకర్ గౌడ్, మాజీ చైర్మన్ తౌర్య నాయక్, టెలికాం బోర్డ్ మెంబర్ రాజేష్, సీనియర్ నాయకులు మల్లేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మండల సమీకృత కార్యాలయ సముదాయాల నిర్మాణం పనుల తనిఖీ



నవ తెలంగాణ కొండపాక
మండల కేంద్రమైన కొండపాకలో రూ.5 కోట్లతో చేపడుతున్న ఐఓసీ నిర్మాణం పనులను క్షేత్ర స్థాయిలో సోమవారం కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 6 నెలల నుండి నిర్మాణంలో ఎలాంటి పురోగతి లేనందున అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌తో గట్టిగా మాట్లాడి చేయకుంటే మరో కాంట్రాక్టర్‌కు నిర్మాణ పనులను అప్పగించాలని పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. ఐఓసీ చుట్టూ, గవర్నమెంట్ భూమి చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఆర్డీఓ విజయేందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, డిఈ ప్రభాకర్, ఆయా మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



మంత్రిని కలిసిన సర్పంచ్ ఫోరం అధ్యక్షులు



నవతెలంగాణ-మర్కుక్
విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డిని మర్కుక్ మండల సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వర్ధరాజ్ పూర్ గ్రామంలో గల సబ్ స్టేషన్ నుండి గ్రామానికి ప్రత్యేకంగా విద్యుత్ కనక్షన్ ఇప్పించాలని కోరారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత ఆదికారులకు సర్పంచ్ కోరిక మేరకు ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం సర్పంచ్, వార్డు సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వర్ధరాజ్ పూర్ గ్రామ వార్డు సభ్యులు నల్లా నాగేష్ జన్మదినం సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో నర్సింలు, ఆశోక్,రాజు తదితరులున్నారు.

విధుల్లో చేరిన కార్యదర్శులు



నవ తెలంగాణ-మద్దూరు
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఏప్రిల్ 28న సమ్మెబాట పట్టిన పంచాయతీ కార్యదర్శులు సోమవారం సమ్మె విరమించి ఎంపీడీవో శ్రీనివాస్ సమక్షంలో విధుల్లో చేరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

రూ.లక్ష రుణమాఫీ చేయాలి



నవ తెలంగాణ- గజ్వేల్
రైతులకు రూ.లక్ష రుణమాఫీ వెంటనే చేయాలని గజ్వేల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మమ్మద్ అజ్గర్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం లేదని, మాటలతో కాలం గడిపిందని మండిపడ్డారు. రైతులతో పెట్టుకుంటే కర్ణాటకలో బిజెపికి పట్టిన గతే తెలంగాణలో కేసీఆర్ కు పడుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులకు బ్యాంకు అధికారులు నోటీసులు అందిస్తున్నారని ఆయన అన్నారు. కొన్ని బ్యాంకుల్లో ఇంటికి వచ్చి రైతులకు రుణమాఫీ చెల్లించాలని బ్యాంకు సిబ్బంది చెప్పి వెళుతున్నట్లు గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా ముసుగులో రుణమాఫీని పట్టించుకోవడంలేదని చెప్పారు. సమావేశంలో మైనార్టీ యూత్ అధ్యక్షులు సమీర్, రాజు, కొప్పురాజు తదితరులు పాల్గొన్నారు.

ఏక్ ఫసల్ భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



నవతెలంగాణ-నంగునూరు
ఏక్ ఫసల్, శిఖం భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని నీరుపారుదల శాఖ ఏఈ జక్కుల రాజు హెచ్చరించారు. చెరువు శిఖం, ఏక్ ఫసల్ భూముల్లో అక్రమ నిర్మాణాలు తొలగింపులో భాగంగా సోమవారం మండల కేంద్రం నంగునూరులోని చౌడు చెరువును సందర్శించి గతంలో చెరువులో అక్రమంగా పోసిన మట్టి తొలగింపుకు చర్యలు తీసుకున్నారు. సంబంధిత పట్టాదారు చెరువులో పోసిన మట్టిని జేసీబీ, ట్రాక్టర్ ద్వారా బయటకు తరలింపు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ చెరువు శిఖం, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని ఏక్ ఫసల్ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. ఏక్ ఫసల్ భూముల్లో నీళ్లలేని సమయంలో ఏడాదికి ఒకసారి పంటలను సాగు చేసుకోవాలి తప్ప, ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదనే నిబంధనలు ఉన్నాయన్నారు. ఏక్ ఫసల్ భూముల్లో ప్లాట్లు చేయడం చట్టవిరుద్ధమన్నారు.

వృద్ధులకు చీరలు పంపిణీ



నవ తెలంగాణ - సిద్దిపేట
ఉప్పల రాణి -భూపతి సహకారంతో పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్దులకు చీరలు పంపిణీ చేసినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాసుగొట్టు స్వరూప -శ్రవణ్ కుమార్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో వైశ్యభవనంలోని గోశాలలో గో సేవ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, చొక్కారపు శ్రీధర్,పీఆర్వో అయిత శంకర్ పాల్గొన్నారు.

17న పాలీసెట్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-నంగునూరు
పదో తరగతి పూర్తి చేసి ఇంజనీరింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ, ఉద్యాన కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 17న పాలీసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు నంగునూరు మండలం రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాల ప్రిన్సిపల్ సూర్యనారాయణ సోమవారం ప్రకటించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల కళాశాలలు... ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ (264 మంది విద్యార్థులు), ఎస్ఆర్ కే డిగ్రీ (300), బీఎంఆర్ డిగ్రీ, పీజీ (500), ఇందూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (380). ప్రభుత్వ డిగ్రీ ఏ సెంటర్ (500), బీ సెంటర్ (500), ప్రభుత్వ మహిళ డిగ్రీ (200), ప్రతిభ డిగ్రీ, పీజీ (232) మొత్తంగా 8 కేంద్రాల్లో 2,876 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు గంట ముందే చేరుకోవాలని సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రం లోపలికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

పన్నులు తగ్గించకపోతే..

పాలకవర్గం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు





- జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్
- చేర్యాలలో జేఏసీ ఆధ్వర్యంలో మానవహారం

నవతెలంగాణ-చేర్యాల: చేర్యాల పట్టణంలో పెంచిన ఇంటి పన్నులను తగ్గించక పోతే రానున్న రోజుల్లో పాలక వర్గం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ హెచ్చరించారు. పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌తో పాటు జేఏసీ నాయకులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు కొమ్ము నర్సింగరావు, దాసరి కళావతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పనులు తగ్గించాలని గత ఐదు నెలలుగా ధర్నాలు, వినతి పత్రాలు, బందులు, రాస్తారోకోలు చేస్తున్నప్పటికీ మున్సిపల్ పాలకవర్గం, ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి, సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రితో ఇక్కడి ప్రాంత ఆర్థిక, భౌగోళిక పరిస్థితులను తీసుకెళ్లి పరిష్కరించాల్సింది పోయి 20వేల జనాభా పక్షాన నిలబడి పోరాడుతున్న జేఏసీపై దుష్ప్రచారం చేయడం సబాబు కాదన్నారు. గతంలో ఉన్న పన్నుల కంటే 6 రెట్లు పెంచి 3 రెట్లుగా 0.125 కి తగ్గించామని ప్రకటనలు చేయడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.పట్టణంలో నడి బొడ్డున ల్యాండ్ మార్క్ గా ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని ఎలాంటి కారణాలు లేకుండా కూల్చేసి గుంపులో గోవిందం లాగా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ లో కలపడం వారి రాజకీయ అవగాహన లేనితనానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. పాలక వర్గం యొక్క ఆలోచన పనితీరు ఇల్లు ఇప్పి పందిరి వేసినట్లు ఉందన్నారు.వీరి పాలనా కాలంలో కూల్చేయడం తప్ప కట్టింది లేదని, నెలకు 4లక్షల ఆదాయం వచ్చే దుకాణసముదాయాలను పూర్తిగా నేలమట్టం చేసి మున్సిపాలిటీ కి ఆదాయం రాకుండా చేయడంతో పాటు వంద కుటుంబాలను రోడ్డు మీద పడేశారన్నారు. సీసీరోడ్లు,మురికి కాలువలు వీళ్లే సృష్టించినట్లు వీళ్ళ కాలంలోనే పుట్టినట్లు మున్సిపాలిటీని, ప్రజలను వీళ్లే ఉద్ధరిస్తున్నట్లు 15 కోట్ల రూపాయల అప్పులు తెచ్చి ప్రజల మీద రుద్దారని, ఈ అప్పులో కూడా సింహ భాగం కేవలం ఒక్క4వ వార్డుకే కేటాయించడం దీని అంతర్యం ఏమిటో ప్రజలకు స్పష్టంగా అర్థమైందన్నారు. ఇప్పటికైనా పెంచిన ఇంటి పన్నులు,ట్రేడ్ లైసెన్స్ ల ఫీజులను వెంటనే తగ్గించి పాలకవర్గం చేస్తున్న తప్పిదాలను సరిదిద్దుకోక పోతే రానున్న రోజుల్లో పాలకవర్గం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, బీఎస్పీ మండల అధ్యక్షుడు బుట్టి భిక్షపతి, మాజీ సర్పంచ్ అవుశర్ల యాదయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, ఇంటి పన్నుల బాధితుల సంఘం అధ్యక్షులు బద్దీపడగ నర్సింహా రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తడక లింగం గుప్తా, అఖిల పక్షం, జేఏసీ నాయకులు మంచాల చిరంజీవులు, కొంగరి వెంకట్ మావో, ఈరి భూమయ్య, రాగుల శ్రీనివాస్ రెడ్డి, ఉడుగుల శ్రీనివాస్,రామగళ్ల నరేష్, గూడ రాజిరెడ్డి, రాళ్లబండి నాగరాజు, బండకింది అరుణ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి, పుట్ట రాజు, బండి సుదర్శన్, ఇప్పకాయల శోభ, పొన్నబోయిన మమత, బుట్టి వసంత, ఆత్మకూరి హరిక్రిష్ణ,ఎండి. ఖాజా, బోయిని మల్లేశం, తుమ్మ శ్రీనివాస్, ఎర్రబోసు అశోక్, నంగి కనకయ్య,బుట్టి యాదగిరి, గూడెపు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, పీవోఏ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదు



నవ తెలంగాణ-గజ్వేల్
తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ పీఓఏ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, బాధితులకు నష్టపరిహారం అందించడంలో జాప్యాన్ని నివారించి, నిందితులను కఠినంగా శిక్షించి దళిత, గిరిజనులపై దాడులను అరికట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మన్ డాక్టర్ అరుణ్ హల్దర్‌కు డీబీఎఫ్ విన్నవించింది. హైదరాబాదు దిల్ ఖుషా గెస్ట్‌హౌస్‌లో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, దళిత నేత బిట్ల వెంకటెశ్వర్లు జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం సక్రమంగా అమలు కాకపోవడంతో ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, బాలికలు, మహిళలపై అత్యాచారాలు, భూముల అన్యాక్రాంతం రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. సీఎం అధ్యక్షతన హైపవర్ కమిటీ ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయలేదన్నారు. నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు చైర్మన్, సభ్యులను నియమించ లేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 7 రోజులలో బాధితులకు చెల్లించాల్సిన తక్షణ సహాయం అందించడం లేదన్నారు. పునరావాసం (ఇల్లు, ఉద్యోగం, పెన్షన్) కల్పించడం లేదన్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో దళితుడు మల్లేశంను దొంగతనం నెపంతో హత్య చేశారని, నేటికీ నష్టపరిహారం అందించలేదని అన్నారు.

కలెక్టర్ కార్యాలయ భవనం ఎక్కి భూబాధితుల నిరసన



నవ తెలంగాణ కొండపాక
సిద్దిపేట జిల్లా కలెక్టర్ భవన నిర్మాణం కోసం తీసుకున్న భూములకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదని ఆరోపిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయ భవనంపైకి ఎక్కి బాధితులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనం, కమిషనర్ కార్యాలయం నిర్మాణానికి మండల పరిధిలోని దుద్దెడ రాంపల్లి గ్రామానికి చెందిన రైతుల నుంచి భూమి సేకరించారు. వారికి అందాల్సిన పూర్తిస్థాయి పరిహారం అందకపోవడంతో గతంలో పలుమార్లు అధికారులకు నాయకులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. సోమవారం బాధిత రైతులు అందరూ కలిసి కలెక్టర్ కార్యాలయ భవనంపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. గమనించిన పోలీసులు వారిని శాంతింపజేసి కిందికి రప్పించారు. అనంతరం కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ ముసమిల్ ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయ భవనంపైకి ఎక్కి నిరసన తెలిపిన రైతులందరికీ అరెస్టు చేసి సిద్దిపేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన



నవతెలంగాణ-అక్కన్నపేట
అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ ప్రాజెక్టు మేనేజర్ ఎస్. కరుణాకర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులందరూ ధాన్యాన్ని తాలు లేకుండా కల్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, ఏఈఓ రంజిత్, సీసీశ్రీలత ,సీఏ కౌసల్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ రాయపోల్
యువకుల అందరికీ శరీర ధృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని, తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలలో వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతరానికి చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని మెదడు చురుగ్గా పని చేయాలంటే వ్యాయామ క్రీడలు చాలా ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వం యువకులకు వాలీబాల్, ఫుట్ బాల్, ఖో ఖో, అథ్లెటిక్ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే క్రీడలు చదువు రెండింట్లో కూడా రాణిస్తేనే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆటలు ఆడేటప్పుడు ఒక జట్టు మీద మరొక జట్టు గెలుపు ఓటముల నైపుణ్యం వల్ల నిజ జీవితంలో సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కరించుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. గెలుపు ఓటములు అనేవి సర్వసాధారణమని నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాదిగా మలుచుకుని ముందుకు సాగాలని అన్నారు. ఆటల ద్వారా యువతకు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. క్రీడాకారులందరికీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపీడీవో మున్నయ్య, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వాలీబాల్ కోచ్ కనకయ్యయ జాతీయ క్రీడాకారులు స్వామి, సీనియర్ క్రీడాకారులు పరశురాములు, అనీఫ్, సందీప్, నవీన్, శ్రీనివాస్, ప్రవీణ్, వీరేశం, సంతోష్, నరేష్, మధు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చిన్నకోడూరు
క్రీడలు ఆరోగ్యానికి, ధృఢత్వానికి ఎంతో మేలు చేస్తాయని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడల్లో ముందు వరుసలో ఉండాలని అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో సీఎం కప్ టోర్నమెంట్ పోటీలను జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎంపిపి కూర మాణిక్య రెడ్డి ప్రారంభించారు. మూడు రోజులపాటు మండల కేంద్రంలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి పంపుతామని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సిద్దిపేటను క్రీడా హబ్ గా మంత్రి హరీష్ రావు మారుస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు చంద్లాపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేష్ చంద్ర, గంగాపురం సొసైటీ చైర్మన్ కనకరాజు, అల్లిపూర్ సొసైటీ చైర్మన్ సదానంద గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ సోమిరెడ్డి పాల్గొన్నారు.






నవతెలంగాణ-మర్కుక్
మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సీఎం కప్ 2023 క్రీడలను పోటీలను ఎంపీపీ తాండ పాండు గౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని ,ప్రతీ వ్యక్తి తమ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం వాలీబాల్ పోటీలను టాస్ వేసి క్రీడలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ ,మండల విద్యాధికారి ఉదయ్ భాస్కర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, కాశిరెడ్డి పల్లి సర్పంచ్ స్వరూప మల్లేశం, కర్కపట్ల సర్పంచ్ నర్సింలు ,ఎంపీవో రాజలింగం, ఈజీఎస్ ఈసీ రాజు,పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు ,తదితరులున్నారు.

నవ తెలంగాణ -దౌల్తాబాద్
సీఎం కేసీఆర్ క్రీడలను లింగరాజుపల్లి మహాత్మా జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాలలో సోమవారం మండల అభివృద్ధి అధికారి రాజేష్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు చేత కనకరాజు అప్పవారం శ్రీనివాస్ ఎంఈఓ నరసవ్వ, ఎంపీ ఓ గఫూర్, తోపాటు కార్యాలయ సిబ్బంది పీటీలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు పునరాలోచించాలి

- సుడా ఆధ్వర్యంలో మోడల్ లే-అవుట్ ద్వారా ఓపెన్ ప్లాట్ల ప్రత్యక్ష వేలం
- అమ్మకానికి వ్యతిరేకం: సీపీఎం



నవ తెలంగాణ - సిద్దిపేట
దిన దినం జనాభా పెరుగుతూనే ఉంది. పెరిగిన జనాభాకు అనుకూలంగా భవనాలు అవసరమవుతున్నాయి. భవన నిర్మాణానికి స్థలం అవసరం. ధనవంతులు స్థలాలు కొనుక్కొని నిర్మాణాలు చేపడతారు. పేదలకు స్థలం ఎంతో అవసరం. అలాంటి వారి కోసం ప్రభుత్వం గతంలో ప్లాట్లను ఇచ్చి, ఇంటి నిర్మాణం కోసం డబ్బులు ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలను చేపట్టి అందజేసింది. జనాభా పెరిగినట్టుగా భూమి విస్తీరం పెరగదు. ఈమధ్య సుడా ఆధ్వర్యంలో మిట్టపల్లిలో మోడల్ లే-అవుట్ ద్వారా అన్ని వసతులతో అభివృద్ధి చేసిన ఓపెన్ పాట్లను ప్రత్యక్ష వేలం ద్వారా విక్రయించాలని చూస్తుంది. దీనిపైన ప్రతిపక్షాల నుండి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ భూమిని పేదలకు అందించాల్సిన అధికారులే వేలం పాట ద్వారా డబ్బులకు అమ్ముకోవాలని చూస్తున్నారని, అధికారులు పునరాలోచించాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

జిల్లాలో మొదటిసారి వేలం పాట ద్వారా అమ్మకం

సిద్దిపేట జిల్లాలోనే మొదటిసారిగా ప్రభుత్వ భూమిని ప్లాట్ల రూపంలో తయారుచేసి ప్రత్యక్ష వేలంపాట ద్వారా అమ్మాలని అధికారులు నిర్ణయించారు. పట్టణానికి అతి సమీపంలో సాధారణ ప్రజలకు అందుబాటు ధరలలో, ఎలాంటి చిక్కులు లేని, అన్ని మౌలిక వసతులతో కూడిన 102 ప్లాట్లు గల మోడల్ లే అవుట్ ను వరంగల్ రోడ్డులో మిట్టపల్లి వద్ద సుడా ద్వారా సిద్ధం చేయడం జరిగిందని, గజానికి రూ.8 వేల ధరను ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే ఓపెన్ ప్లాట్లకు ప్రత్యక్ష వేలం నిర్వహించనున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, ప్రత్యక్ష వేలంలో పాల్గొని ప్లాట్లను కొనుగోలు చేయాలని అధికారులు హోర్డింగ్ లను కూడా ఏర్పాటు చేశారు. సిద్దిపేట పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో సొంత ఇల్లు లేని వారికి, డబుల్ బెడ్ రూమ్ కావాలా అని అడిగితే... వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి... వస్తున్నాయి. అలాంటి నిరుపేదలకు ప్రభుత్వ భూములను ఇచ్చి, ఇంటి నిర్మాణానికి సహకరిస్తే బాగుంటుందని ప్రతిపక్షాల నాయకులు, ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

ప్రభుత్వ భూముల అమ్మకానికి వ్యతిరేకం

ప్రభుత్వ భూముల అమ్మకానికి సీపీఎం వ్యతిరేకం. ఇల్లు లేని నిరుపేదలు వేల సంఖ్యలో ఉన్నారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల ముందు పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేశాం. అధికారులకు వినతి పత్రాలు ఇచ్చాం. సుడా అధికారులు ప్రభుత్వ భూమిని అమ్మకుండా నిరుపేదలకు ఇవ్వాలి.

- ఆముదాల మల్లారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి



నవ తెలంగాణ కొండపాక
వీవోఏల సమస్యలు పరిష్కరించాలని, వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, తదితర సమస్యల పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి సోమవారం సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం రూ. 26 వేల వేతనం అమలు చేయాలన్నారు. గ్రామాలలో మహిళల చేత గ్రూపులు, సంఘాలు ఏర్పాటు చేయడంలోను, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రభుత్వానికి మహిళలకు మధ్య వారధిగా ఉంటూ పని చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడము ఏమిటి అని ప్రశ్నించారు. వివోఏ లకు రూ.10 లక్షల సాధారణ ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షలు కల్పించాలని, మహిళలకు ఇచ్చినటువంటి రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో చంద్రకళ, లక్ష్మి,మహాలక్ష్మి,భాగ్యశ్రీ, తలపాక కిష్టయ్య,శంకర్, యాదవ రెడ్డి,దొమ్మాట యాదయ్య,సందీప్, నాగరాజు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చుని నిరసన

నవ తెలంగాణ -గజ్వేల్
ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. వీవోఏల సమ్మె సోమవారం 8వ రోజుకు చేరింది. వీవోఏలు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సందబోయిన ఎల్లయ్య, ఆ సంఘం మండలాల అధ్యక్షులు నికిత రుక్మిణి, కనుకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళుతున్న వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. ప్రతి నెలా జీతాలు వీవోఏల ఖాతాలో జమ చేయాలన్నారు. రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. గత ఎనిమిది రోజులుగా చేస్తున్న పోరాటానికి ఎమ్మార్పీఎస్ పోలీట్ బ్యూరోసభ్యులు మైస రాములు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు చిప్పల యాదగిరి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రాజు మహేష్ యాదగిరి,మమత, అరుణ, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, కల్పనా రేణుక సంతోష వసంత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న అధికారులు



- ఫ్లెక్సీలో కనిపించని ఎంపీ, జెడ్పీటీసీ ఫొటోలు
- ప్రొటోకాల్ విస్మరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మద్దూరు
రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధుల ఫొటోలను ఫ్లెక్సీలలో వేయాలి. మద్దూరు అధికారులు మాత్రం ప్రొటోకాల్ విస్మరిస్తూ ప్రజాప్రతినిధులను అవమానపరుస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుండి 17 వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడలను ప్రారంభించేందుకు మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ఫొటోలను వేయకుండా అధికారులు వారిని అవమాన పరుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో పార్టీలకతీతంగా ప్రజల ఓట్లతో గెలిచిన ప్రతి ప్రజా ప్రతినిధి ఫొటో ఫ్లెక్సీలలో వేయాలని అధికారులకు తెలిసినా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారిక కార్యక్రమంలో ప్రొటోకాల్ ప్రకారం ఫొటోలు ఫ్లెక్సీలలో ఎందుకు పెట్టలేదని మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి సోమవారం ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

రేషన్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పౌర సరఫరాల శాఖ ద్వారా పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం ను వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి రేషన్ డీలర్లను కోరారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని రామ్ మందిర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నిర్వాహకులు సందీప్, తదితరులు పాల్గొన్నారు.

డీఈఓను సన్మానించిన ట్రస్మా నాయకులు



నవతెలంగాణ జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా డీఈవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లను ట్రస్మా జిల్లా అధ్యక్షులు దశరథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దశరథ్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో అక్షరాస్యత అభివృద్ధి కోసం అధికారులు ప్రైవేట్ స్కూల్లో యజమాన్యాలు కలిసి కృషి చేస్తే బాగుంటుందనిన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు టి. కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మోహన్ రెడ్డి, సునీల్ కుమార్, ఏసురత్నం, జకీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌసాబాద్‌తాండా సర్పంచ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని గౌసాబాద్‌తాండా సర్పంచ్ సంజీవ్ కుమార్ జన్మదిన వేడుకలను సోమ వారం ఘనంగా జరిపారు. ఈ సం దర్భంగా ఆయనకు పట్లోళ్ల అరుణ విజయ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంజీవ్ కుమా ర్ కేక్ కట్ చేయగా.. పలువురు పూలమాల శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన్‌సింగ్ రాథోడ్, శంకర్ నాయక్ సర్పం చ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ నాయక్, సంగారెడ్డి, సంజీవ్ కుమార్, సురేష్ రాథోడ్ ఓంనాథ్ రాథోడ్, మధు చవాన్ పాల్గొన్నారు.

వైద్యుల కోసం గంటల తరబడి గర్భిణుల నిరీక్షణ



నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఇతర సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. వైద్యుల కోసం గర్భిణులు నిత్యం గంటలు తరబడి నిర్వేక్షిస్తున్నట్టు వారు వాపోయారు. ఉదయం 10 నుంచి 11 గం టలు దాటినా వైద్యులు రావడం లేదని గర్భిణీలు ఆరోపిస్తున్నారు. వైద్యు లు, ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని వారు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ సాధువు మృతి



నవతెలంగాణ-ఝరాసంగం

చికిత్స పొందుతూ జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓ సాధువు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహా రాజ్ ఆశ్రమానికి తరచుగా సాధువు, సంతులు వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో ఈనెల 5న ఓ గుర్తు తెలియని వృద్ధ సాధువు (75) ఆశ్రమానికి వచ్చారు. ఈనెల 7న ఆశ్రమంలోని పశువుల పాకలో స్పృహ లేకుండా.. మాట్లాడలేని పరిస్థితిలో పడిపోయాడు. ఆశ్రమ ఇన్చార్జి కోట వెంకటేశం వె ంటనే ప్రభుత్వ 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో చికిత్స పొంద ుతూ ఆదివారం మృతి చెందాడు.కోట వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

ఐబీలో తాగునీరు ఏర్పాటు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రమైన ఐబీలో విలేకరులు, ఉద్యో గులకు దాహార్తిని తీర్చేం దుకు చల్లని తాగునీటి ఏర్పాటును తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దానోల్ల కృష్ణ తన సొంత నిధులతో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి ఎండలు ఎక్కువగా ఉండడంతో ఐబీకి వచ్చే జర్నలిస్టులతో పాటు ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-అమీన్‌పూర్

గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పనిచేస్తున్నదని పటా న్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్, దయారా గ్రామాల్లో రూ.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటా ్లడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళు తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నా యన్నారు. అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఎంపీపీ ఈర్ల దేవానంద్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సు నీత సత్యనారాయణ, సర్పంచ్ భాస్కర్ గౌడ్, సీనియర్ నా యకులు రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ల పరిధిలో వేగంగా అభివృద్ధి పనులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి జాతీయ రహదారి వరకు రూ.29 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ప్రజాప్ర తినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిహెచ్‌ఎంసి పరిధిలోని ప్రతి డివిజన్లలో ఇప్పటికే ఐదు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలి పారు. నూతనంగా ఏర్పటవుతున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని బగరెడ్డిపల్లికి చెందిన టేకి శ్రీనివాస్‌కు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి మంజూరైన రూ.2,00,000 ఇన్సూరెన్స్ చెక్కును అతని కుటుంబ సభ్యు లకు సోమవారం ఎమ్మెల్యే మాణిక్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్న ప్రతీ ఒక్క కార్యకర్తను కంటికి రెప్పాలే కాపాడుకుంటా మన్నారు. ఉద్యమంలోంచి పుట్టుకొచ్చిన పార్టీ బీఆర్‌ఎస్ అని అన్నారు. బీఆర్‌ఎస్ పేద మరియు బడుగు బలహీన వర్గాల, రైతుల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల జడ్పీటిసి భాస్కర్, ఇప్పెపల్లి పీఏసీఎస్ చైర్మెన్ దాసరి మచ్చందర్, ఎస్సి సెల్ అధ్యక్షుడు బండి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-కల్హేర్

క్రీడలతోనే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం చేకూరు తుందని కల్హేర్ మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య, జెడ్పీటీసీ నరసింహారెడ్డి అన్నారు. కల్హేర్ మండలానికి సంబంధించిన సీఎం కప్ క్రీడోత్సవాలను కృష్ణాపూర్ గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ కిష్ట కిష్టారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీతో కలిసి సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పిటిసి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి ప్రకారం క్రీడల వల్ల మనిషి ఆరోగ్యం పెరుగుదలకు ఎంతో తోడ్పడుత ుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో క్రీడా పోటీలు నిర్వహిస్తూ ప్రజలను ఉత్తేజపరుస్తున్నా రన్నా రు. అనంతరం తహసిల్దార్ నాగేశ్వర రావు, ఎంపీడీవో సంగ్రామ్ మాట్లాడుతూ.. కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ గేమ్స్, 100 మీటర్స్ రన్నింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మెమెంటోళ్లు ఇచ్చి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు వీరిని పంపిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ అంజన్న, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుర్గారె డ్డి, బాచేపల్లి సొసైటీ చైర్మన్ సంగారెడ్డి, ఉపసర్పంచ్ ఈశ్వ ర్, టీచర్స్, పీఈటీలు ,ఎంపీడీవో సంగ్రామ్, ఎమ్మార్వో నాగే శ్వరరావు, జిల్లా అగ్రికల్చర్ అధికారి, పంచాయతీ సెక్రటరీ లు, విద్యార్థులు, గ్రామ ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

వివాహానికి పుస్తెమెట్టెల సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మాదారం గ్రామానికి చెందిన నూనె యాదగిరి, పోచమ్మ దంపతుల కూతురు వివాహానికి సోమవారం సంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15 వార్డు కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పుస్తె మెట్టెలు సాయంగా అందజేశారు. ఈ సందరభంగా సదరు కుటుంబ సభ్యులు కెఎస్‌జి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు



వివాహ వేడుకలో పాల్గొన్న చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని చవాన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన రాజంపేటకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ సాయిలు కుమారుడి వివాహ వేడుకలో టీఎస్‌హెచ్‌డిసి చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సీడీసీ మాజీ చైర్మెన్ విజేందర్ రెడ్డి, విఠల్, ప్రభూ గౌడ్, జీవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా సతీష్, అన్నపూర్ణ దంపతుల కుమారుడి రిసెప్షన్

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్‌ఎస్ జహీరాబాద్ పట్టణ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు సతీష్, అన్నపూర్ణ దంపతుల కుమారుడి రిసెప్షన్ అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం రాత్రి పట్ట ణంలోని పస్తాపూర్‌లో గల ఎస్వీ కన్వెన్షన్‌లో జరి గిన విందు కార్యక్రమానికి ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్యరావు, రాష్ట్ర వైద్య మౌలిక సదు పాయాల చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర మైన ారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.. మాజీ కౌన్సిలర్లు సతీష్ అన్నపూర్ణలకు శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, కేతకీ ఆలయ చైర్మన్ నీల వెంక టేశం, జహీరాబాద్ పట్టణ బిఆర్‌ఎస్ పార్టీ అధ్య క్షులు సయ్యద్ మోహివుద్దీన్, పట్టణ ప్రధాన కా ర్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సుభాష్ రెడ్డి, గోరెవి ుయా సికందర్, రాజశేఖర్, మాజీ కౌని ్సలర్లు రాములు నేత, జహంగీర్, అబ్దుల్లా, మో తిరాం, మహమ్మద్ మతిన్, నామ రవి కిరణ్, వ ర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంపై చర్చ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బొడిశెట్టిపల్లి గ్రామంలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండు, బీఆర్‌ఎస్ జిల్లా సీనియర్ నాయకులు రామచంద్రరావు, శివ శంకర్, మండల యువత అధ్యక్షులు ఆనంద్‌రావు, మైనార్టీ నాయకులు కుదువుద్దీన్, వార్డు మెంబర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగాధంపల్లిలో మంచి నీటి ట్రయల్ రన్

మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు



నవ తెలంగాణ-సిద్దిపేట : పట్టణ మూడవ వార్డు రంగాధంపల్లి, కేసీఆర్ నగర్‌లో మల్లన్న సాగర్ రిజ్వాయర్ నుంచి త్రాగు నీటిని అందించే కార్యక్రమంలో భాగంగా సోమవారం చేపట్టిన ట్రయల్ రన్‌ను మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, స్థానిక కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డితో కలిసి మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు పరిశీలించారు. వార్డులో పర్యటిస్తూ ఇక నుంచి ప్రతిరోజు పట్టణంలోని అన్ని వార్డులకు మంచి నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా తొందరలోనే ప్రారంభించుకుంటున్నట్లు తెలిపారు. ఇండ్లలో నీటిని నిల్వ చేసుకునే సంపులను పరిశీలిస్తూ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండే విదంగా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కళ్ళకుంట మల్లికార్జున్, ఏఈలు అన్వేష్ రెడ్డి, యాదగిరి, సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



బహిరంగ సభకు తరలి వెళ్లిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-చేర్యాల



సీపీఐ ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా హుస్నాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో పాల్గొనడానికి చేర్యాల నుంచి జనసేవా దళ్ కార్యకర్తలుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు హుస్నాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ బహిరంగ సభకు తరలిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గూడెపు సుదర్శన్ ఉన్నారు.

పచ్చిరొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కోహెడ : రైతులు పచ్చి రొట్ట ఎరువులను వాడి పంటలను పలు రోగాల భారిన పడకుండా కాపాడుకోవాలని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పచ్చి రొట్ట ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని రైతుబంధు కోఆర్డినేటర్ పేర్యాల రాజేశ్వర్‌రావు, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు వరికోతల అనంతరం తడి పొలంలో వెదజల్లి పూతదశకి 45 రోజుల తర్వాత పొలంలో కలియ దున్నడంతో భూమిలో నత్రజని శాతం పెరిగి భూమి సారవంతం అవుతుందన్నారు. అలాగే యూరియ వాడకాన్ని ఎకరానికి సుమారు 35 కిలోల వరకు తగ్గించుకోవచ్చునన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు పచ్చి రొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకొని పంట దిగుబడిని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రూ.843లకే ఇవ్వడం జరుగుతుందని సుమారు రెండున్నర ఎకరాలకు సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ఏఈవోలు శివకుమార్, మహిపాల్, సాయిక్రిష్ణ, బస్వాపూర్ వీసీవో సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చొరవతో ..శరవేగంగా గజ్వేల్ అభివృద్ధి

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త


నవతెలంగాణ-గజ్వేల్



సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో గజ్వేల్ శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్త పేర్కొన్నారు. సోమవారం ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద నేతి చంద్రశేఖర్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గజ్వేల్ ప్రాంతంపై జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థల కన్ను పడిందన్నారు. ముఖ్యంగా రైల్వే లైన్ ఏర్పాటుతో గజ్వేల్ అభివృద్ధికి మరింత మార్గం సుగమమైందన్నారు. అలాగే గజ్వేల్ ప్రాంతానికి రీజినల్ రింగ్ రోడ్డు వరంగా మారుతోందని , ఎడ్యుకేషన్ హబ్ , సమీకృత మార్కెట్ , మహతి ఆడిటోరియం , జిల్లా ఆసుపత్రి , ప్రధాన రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులు పూర్తికావడంతో గజ్వేల్ రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా తయారైనట్లు వివరించారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొగ్గుల చందు, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ గోలి సంతోష్ గుప్త, సిద్దిపేట జిల్లా ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు . సంతోష్ గుప్త, నాయకులు బుక్క శ్రీను, గొంగళ్ల శ్రీనివాస్ విష్ణు, బిక్షపతి, మల్లేశం, వినయ్ రెడ్డి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ బాధితుడికి అందజేత

నవతెలంగాణ-రాయపోల్




పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితుడికి అప్పగించడం జరిగిం దని బేగంపేట ఎస్ఐ అరుణ్ పేర్కొ న్నారు. సోమవారం బేగంపేట పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట గ్రామానికి చెందిన నర్సింగరావు తన ఫోన్ పోగొట్టుకున్నాడు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొనిపోయిన, వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించడంలో బీఆర్ఎస్ దిట్ట

బీజేపీ రాష్ట్ర నాయకుడు దరువు ఎల్లన్న ఆరోపణ


నవతెలంగాణ-బెజ్జంకి



ప్రజా ధనాన్ని వృధా చేస్తూ అభివృద్ధి చేస్తున్నామని ప్రజలను తప్పుదోవ పట్టించడంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు దిట్ట అని బీజేపీ రాష్ట్ర నాయకుడు దరువు ఎల్లన్న ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దరువు ఎల్లన్న మాట్లాడారు. బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేసిన బీజేపీ శ్రేణులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓట్లేసి ఎన్నుకున్న ప్రజల సమస్యలను పట్టించుకోకుండా తమ స్వార్థ ఆర్థిక ప్రయోజనాల కోసం అభివృద్ధి పనుల పేరున ప్రజా ధనాన్ని దోచుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న మండలంలోని కొందరు బీఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే రసమయి వత్తాసు పలుకుతున్నారన్నారని ఆరోపించారు. అసంపూర్తిగా దర్శనమిస్తున్న పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

గౌరవెల్లి ప్రాజెక్టుపై విషం చిమ్ముతున్న ప్రతిపక్షాలు


నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తిచేసే దిశగా అడుగులు వేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం గౌరవెల్లి ప్రాజెక్టుపై విషం చిమ్ముతున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ మండిపడ్డారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరువు కాటకాలతో బీటలు పారిన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలం చేయాలని ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. లక్ష ఎకరాలకు నీళ్లు అందించే దిశగా గౌరవెల్లి పనులను శరవేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటుంటే రాజకీయ దురుద్దేశంతో ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసం ప్రాజెక్టు పనులను ఆపాలని చూడడం సిగ్గుచేటన్నారు. ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరబోతోంది

నవతెలంగాణ-అక్కన్నపేట



తెలంగాణ రాష్ట్రంలో జరిగే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి లు తెలిపారు. మతతత్వ బీజేపీని కర్ణాటక ప్రజలు తిప్పి కొట్టారని ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని పక్కన పెడితే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. దేశ ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు. నేటికీ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లే దర్శనమిస్తున్నాయన్నారు. ఇల్లు లేని వారికి ఇండ్లు, భూమి లేని వారికి భూములు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గతంలో రైతులకు అనేక రకాలుగా సబ్సిడీలతో కూడిన పథకాలను కాంగ్రెస్ అందించిందని, నేడు రైతులకు ఎలాంటి సబ్సిడీలతో కూడిన పథకాలను అమలు చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రైతుబంధు ఇచ్చి రైతులకు ఇచ్చే అన్ని రకాల సబ్సిడీలను ప్రభుత్వం ఎత్తివేసిందని తెలిపారు. రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు





నవ తెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీఎం కప్పు క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పిల్లలు ఇంటి దగ్గర ఊరికే ఉండకుండా సీఎం కేసీఆర్ పిల్లల కోసం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడలలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే సీఎం కప్పు క్రీడోత్సవాల్లో జనగామ నియోజకవర్గంలోని మద్దూరు మండలం రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, రేబర్తి పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి , తహసిల్దార్ భూపతి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి, ఎస్సై నారాయణ, సర్పంచులు జనార్దన్ రెడ్డి, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, ఊట్ల రవీందర్ రెడ్డి, జీడికంటి సుదర్శన్, బొల్లు కృష్ణవేణి, చంద్రమౌళి, ఎంపీటీసీ బొప్ప కనకమ్మ, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పిడి ప్రేమ్ కుమార్, పీఈటీలు ఇంతియాజ్, భాస్కర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో మండలస్థాయి సీఎంకప్ ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీలను ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు సీఎంకప్ 2023 మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ప్రారంభమై రేపటితో ముగుస్తుందని అలాగే మండలస్థాయి సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. మండల స్థాయి పోటీలలో యువతీ యువకులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి వరకు వెళ్లి మండలానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో సురేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, రైతుబంధు కోఆర్డినేటర్ మండల అధ్యక్షుడు పేర్యాల రాజేశ్వర్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు సురేష్, లోనె మల్లేషం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల శంకర్, వెంకటేశ్వరపల్లి గ్రామ సర్పంచ్ తోట భాగ్యలక్ష్మి ఆంజనేయులు, నాయకులు అన్నబోయిన బిక్షపతి, గ్రామపంచాయితి కార్యదర్శులు శోభ, నిహారిక, హెల్త్ వాలంటీర్లు మోహినోద్దిన్, ఆశవర్కర్‌లు కవిత, పుష్ప, పీఈటీ రాజ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, శివాని, రాజు, పీఈడీ భరత్‌రెడ్డి, క్రీడాకారులు, పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్ : గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు తెలిపారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బాలుర పాఠశాలలో సీఎం కప్ 2023 పోటీలను సోమవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, గ్రామాలలో క్రీడాకారులను వెలికి తీసేందుకు ప్రతి మండల కేంద్రంలో మండలాల వారీగా ఈ క్రీడలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఈ క్రీడలు జరుగుతున్నాయన్నారు. ఏ రాష్ట్రంలోనైతే క్రీడారంగం అభివృద్ధి చెందుతుందో ఆ రాష్ట్రం పేరు జాతీయ స్థాయిలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , గజ్వేల్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి,ఎంపీపీ దాసరి అమరావతి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ జకియొద్దిన్, వైసీపీ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, సీనియర్ నాయకులు హైదరా పటేల్, మద్దిరాజిరెడ్డి ఎంఈఓ సునీత, పీఈటిలు,విజయరేఖ, నగేష్,రాజిరెడ్డి, గోవర్ధన్, సంతోష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ క్రీడలను సోమవారం హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ లకావత్ మానస ప్రారంభించారు. మహిళ క్రీడాకారులతో ఎంపీపీ లకవత్ మానస కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమారస్వామి, సర్పంచులు వంగ విజయలక్ష్మి, బత్తుల సునీత, దుంద్రా భారతి, పంచాయతీ కార్యదర్శులు శారద, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక : దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వెంకటేశ్వర బీపీఈడి కళాశాల మైదానంలో "సీఎం కప్" క్రీడా పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, 16 వార్డ్ కౌన్సిలర్ దేవుని లలిత చంద్రయ్యతో కలిసి ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రారంభించారు. ఎంపీడీవో భాస్కర శర్మ, ఎంఈఓ ప్రభుదాస్, కౌన్సిలర్ మట్టమల్లారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొండపాక : మండల కేంద్రమైన కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ పాఠశాలలో సీఎం కప్ టోర్నమెంట్‌ను సోమవారం ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒకరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ-చేర్యాల : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికే సీఎం కప్ దోహదపడుతుందని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. సీఎం కప్ ఆటల పోటీల్లో భాగంగా సోమవారం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి ఆటల పోటీలను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి మనిషికి చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని, క్రీడలు



మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వానికి తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, ఎంపీడీవో తారిఖ్ అన్వర్, ఎంపీఓ మహబూబ్ అలి, ఎస్సై భాస్కర్ రెడ్డి, ఆర్ఐ రాజేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : సీఎం కప్ క్రీడలను సోమవారం మండల కేంద్రంలోని బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల క్రీడ మైదానంలో ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత కలిసి ప్రారంభించారు. సీఎం కప్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేస్తారని ఎంపీడీఓ దమ్మని రాము తెలిపారు. ఎస్ఐ ప్రవీణ్ రాజు, ఎంఈఓ పావని,అయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు,క్రీడాకారులు హజరయ్యారు.

నియంత్రించే వారేవరూ..!



రాత్రింబవళ్లు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ
అధికారులే ప్రోత్సహిస్తున్నారని పలువురి ఆరోపణలు

నవతెలంగాణ-బెజ్జంకి

మాకెవ్వరూ లేరు అడ్డు..మమ్మల్ని ఈ మండలంలో నియంత్రించే వారేలేరనే విధంగా ఇసుక రవాణదారులు వ్యవహరిస్తున్నారని మండలంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రింబవళ్లు పదుల సంఖ్యల ట్రాక్టర్లతో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ సాగిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ తతంగమంత మండల పరిధిలోని తోటపల్లి, గాగీల్లపూర్ గ్రామాల శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి ఇసుక రవాణదారులు నిత్యం జోరుగా సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబధిత అధికారులు మాత్రం పట్టించుకోకుండా అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో అధికారులే ఇసుక అక్రమ రవాణకు అజ్యం పోస్తూ ప్రోత్సాహిస్తున్నారని అయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇటీవల గాగీలపూర్ గ్రామ సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణ నియంత్రణకు భారీ గుంతతవ్వి అడ్డుకట్ట వేసినా..మాకేది అడ్డు కాదు..అనే విధంగా ఇసుక రవాణదారులు మరో అక్రమ మార్గం సృష్టించుకుని రాత్రింబవళ్లు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణ సాగించడం విశేషం. ఇప్పటికైనా సంబధిత అధికారులు తీసుకుంటున్న వేతనానికి కనీస న్యాయం చేసేలా వ్యవహరించి ఇసుక అక్రమ రవాణదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి






నవతెలంగాణ- దౌల్తాబాద్ : మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని మండల సెర్ప్ అధికారి ఆశ కిషన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దొమ్మాట, సూరంపల్లి, ముబారస్ పూర్, హైమత్ నగర్, మల్లేశం పల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నదాతలను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కేటాయించిన ధరలకు ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఐకెపి సేవలను సద్వినియోగం చేసుకున్నట్లయితే ఎలాంటి నష్టం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా రైతుల ద్వారా ఇప్పటివరకు 21 105, బస్తాలను కేంద్రం ద్వారా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా పనిచేస్తున్న సీసీలు పనులను వేగవంతం చేయడానికి అన్నదాతలు సహకరించాలని రైతులను విజ్ఞప్తి చేశారు.

నవ తెలంగాణ-రాయపోల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి సూచించారు. సోమవారం రాయపోల్ మండలంలోని ముంగిస్ పల్లి, బేగంపేట్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం విక్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం యాసంగి కాలంలో పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నదాతలు అధైర్యపడవద్దు అన్నారు. అధికారులు ధాన్యం తూకం వేసేటప్పుడు ఒక బస్తాకు 41 కిలోలు మాత్రమే కొనుగోలు చేయాలని, అధికంగా తూకం వేసినట్లు తమ దృష్టికి వస్తే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య,ఆర్ఐ భాను ప్రకాష్, సర్పంచ్‌లు స్వామి, ప్రవీణ్, ఎంపిటిసి వెంకటయ్య, ఏఈఓ మధులిక, మాజీ సర్పంచ్ లచ్చయ్య, పిఏసిఎస్ కార్యదర్శి మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన ప్రశాంత్


నవ తెలంగాణ-కొండపాక



మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి చెందిన మంచాల ఐలయ్య కుమారుడు మంచాల ప్రణయ్ పదవ తరగతి ఫలితాల్లో 10/10 జిపిఏ సాధించారు. విషయం తెలుసుకున్న భారత జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అనంతుల ప్రశాంత్ విద్యార్థిని శాలువాతో సత్కరించి రూ.5 వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు

వక్ఫ్ బోర్డు భూములను రక్షించాలని వినతి


నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 1321, 1322 సర్వే నంబర్లలో గల వక్ఫ్ బోర్డు భూముల్ని కొంతమంది వ్యక్తులు అన్యాయంగా ఆక్రమించారని, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేపట్టి తమ భూముల్ని తమకు అప్పగించాలని దుబ్బాక మస్జీద్ కమిటీ మండల అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్ అన్నారు. కొంతమంది భూకబ్జాదారులు తప్పుడు దస్త్రాలు సృష్టించి వక్ఫ్ బోర్డు భూముల్ని ఆక్రమించారని ఆయన ఆరోపించారు. వెంటనే సర్వే చేపట్టి తమ వక్ఫ్ భూముల్ని తమకు ఇప్పించాలని కోరుతూ సోమవారం దుబ్బాక డిప్యూటీ తహశీల్దార్ సందీప్‌కు మస్జీద్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. మస్జీద్ కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షబ్బీర్, మునీర్, హాజీ బాబా, పలువురు కమిటీ సభ్యులు ఉన్నారు.

గ్రామగ్రామాన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండలంలోని గ్రామగ్రామాన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రసమయి జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గాగీల్లపూర్ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు హజరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవ తెలంగాణ-కొండపాక



మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి చెందిన మేడిపల్లి ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆయనకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును భారత జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అనంతల ప్రశాంత్ సోమవారం బాధితునికి అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక అవార్డు సభ్యులు జంజరపు నర్సింలు పాల్గొన్నారు.

కంటి వెలుగులు సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ లకావత్ మానస సుభాష్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఎంపీపీ మానస సుభాష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు గ్రామస్థాయిలోనే కంటి పరీక్షలు చేపట్టిందన్నారు. ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకావాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోలవేణి లత సంపత్ , ఉపసర్పంచ్ కొంరయ్య, వైద్యాధికారులు , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన సర్పంచ్


నవతెలంగాణ-తొగుట



కంటి వెలుగు శిబిరం మంగళవారంతో ముగుస్తుందని సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం తెలి పారు. సోమవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు కంటి పరీక్షలు చేసుకోని వారు చివరి రోజు అందరు పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమారి, ఏఎస్ఎం లక్ష్మీ, అప్తో మెట్రిస్టు సాయిలు, డిఈఓ జ్యోతి, అంగన్వాడి టీచర్‌లు దేవమ్మా, బాలమని ఆశా కార్యకర్తలు శారదా, సునంద, భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వృద్ధుడు మృతి

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని సముద్రాలల గ్రామానికి చెందిన మౌటం వీరయ్య (35) ఆదివారం సైకిల్‌పై వస్తున్న క్రమంలో హుస్నాబాద్ నుంచి సిద్దిపేట వైపుగా వెళ్తున్న బోదాసు రవి తన మోటర్ సైకిల్‌తో వేగంగా ఢీ కొట్టడంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం వీరయ్య తన వ్యవసాయ పనులు ముగించుకొని సైకిల్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా పాలకేంద్రం సమీపంలో అటుగా వేగంగా వస్తున్న (టీఎస్ 36 జె 8359) ద్విచక్ర వాహనం అతడిని ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ఆంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స అందిస్తుండగా రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు మౌటం శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు.

కొనుగోలు కేంద్రాలకు యంత్రాల పంపిణీ

ఉమ్మడి దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమ శ్రీనివాస్



నవ తెలంగాణ-దౌల్తాబాద్

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కొనుగోలు కేంద్రాలకు 5 జల్లి మిషిన్లు, 8 మ్యాచర్ యంత్రాలను, 4 కాంటాలు, 200 తాడిపత్రిలలను మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు వేమ శ్రీనివాస్ అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. అదే మాదిరిగా రైతులు ధాన్యాన్ని శుద్ధి చేయడం కోసం జల్లి యంత్రాలను రెండు మండలాలకు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. అదే మాదిరిగా ధాన్యాన్ని తేమ శాతాన్ని తనిఖీ చేయడం కోసం 8 మ్యాచర్ మిషన్లను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అకాల వర్షం వచ్చినప్పుడు దాన్యంపై కప్పేందుకు 200 తాడిపత్రి కవర్లను కేంద్రాలకు అద్దె లేకుండా రైతులకు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు అనేక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కే నాగరాజు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే రసమయి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పుట్టినరోజు సందర్భంగా సాంస్కృతిక సారధి కళాకారుడు పిన్నింటి రత్నం ఆధ్వర్యంలో సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కళాకారుడు గెంటే హరిప్రసాద్, వైద్య బృందం పాల్గొన్నారు.

అన్నివిధాలా అండగా ఉంటాం



నవతెలంగాణ-చిన్నకోడూరు

చిన్నకోడూర్ మండలం మైలారం గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మైలారం గ్రామ శాఖ అధ్యక్షుడు బురుగు వెంకటేశ్ గౌడ్ సిద్దిపేట లోని రంగదాంపల్లి చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందాడు. మృతి పట్ల మంత్రి హరీష్ రావు తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన బాధాకరమని, ఎంతగానో కలిచి వేసిందన్నారు. యువజన విభాగంలో ఎంతో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతంకు ఎంతో కృషి చేశాడని, తన సేవలను కొనియాడారు.. మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతూ వెంకటేష్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ఆవుబోతు చిన్నోళ్ల పెంటయ్య ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, దశదినకర్మకు 50 కేజీల బియ్యం, కొంత ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు.

సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మండలంలోని పర్కిబండ గ్రామ సర్పంచ్ పూల అర్జున్‌కు హెర్నియా ఆపరేషన్ అయింది. ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన సర్పంచ్‌ను సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఇంటికి వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ధైర్యం చెప్పారు. ఆరోగ్యం గురించి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఆత్మా కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఫాక్స్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, గౌతోజిగూడ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌లతో పాటు వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల పెళ్లికి సాయం





నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రానికి చెందిన నిరుపేద దొంతి రజిత వివాహానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం కాజిపల్లి మల్లేష్ యాదవ్‌గారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చందు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, కాసులాపురం గణేష్‌ల సహకారంతో పుస్తె మట్టెలు, క్వింటాలు బియ్యం, చీర అందజేశారు. ఈ సందర్భంగా మైలారం బాబు మాట్లాడుతూ తాము గతంలో కూడా చాలా మంది పేదలకు, అనాధలకు సహాయం చేయడం జరిగిందని, మున్ముందు కూడా తాము సహాయ పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బాబుతో పాటు జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, ఎంపిపి చిందం సబిత రవీందర్, వైస్ ఎంపిపి సుజాత శంకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్దన్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు లింగారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ తౌర్యా నాయక్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నర్సాపూర్: శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ నిరుపేద వధువుకు పుస్తెమట్టెలు అందజేశారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామానికి చెందిన నరసమ్మ లింగం దంపతుల కూతురు పూజా వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు.



నవతెలంగాణ-మర్కుక్: మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన కే.శే.మదనమ్మ-జాలని పెద్ద బాలనర్సయ్య కూతురు భవాని(లాస్య) వివాహనికి బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండలాద్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ పుస్తే మట్టెలను సోమవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాద్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ తన స్వంత ఖర్చులతో ఇవ్వగా మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి తో కలసి అందజేశారు. కార్యక్రమంలో చేబర్తి ఉపసర్పంచ్ గుర్రాల స్వామి,చేబర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుర్రాల సురేష్,నాయకులు తోట సాయిలు,ఆంజనేయులు ,రవి, చిన్న కృష్ణ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆదుకుంటున్న సీఎం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎంఆర్ఎఫ్ ద్వార ఆదుకుంటున్నట్టు తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రానికి చెందిన మల్లమ్మకు సీఎంఆర్ఎఫ్ ద్వార మంజూరైన రూ.40 వేల చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆపదలో ఉన్న వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరు చేసి ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమాల్‌పూర్ నర్సోజి తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ప్రజాప్రతినిధుల చేయూత

నవతెలంగాణ-మర్కుక్



పేదలకు ఆసరా అందివ్వడం అందరి బాధ్యత అని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన కే.శే.జాలని మదనమ్మ- పెద్ద బాలనర్సయ్య కూతురు వివాహానికి ఖర్చుల నిమిత్తం రూ.15 వేలు అందజేశారు. అనంతరం చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్ రూ.10 వేలు, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి 50 కిలోల బియ్యం ను అందజేశారు. కార్యక్రమంలో గుర్రాల స్వామి,చేబర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుర్రాల సురేష్,నాయకులు తోట సాయిలు,శ్రీను,ఆంజనేయులు,మల్లయ్య, తదితరులున్నారు.

పేదింటి ఆడపడుచు పెళ్లి కి సాయం

నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంలో కీ:శే వెంకవ్వ నర్సింలు దంపతుల కుమార్తె రజిత వివాహం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ నార్సింగి మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ బియ్యంతో పాటు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తాము, తమ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద వారికి సహాయ సహకారాలు అందించడంలో ముదంజలో ఉంటుందన్నారు. ఇలా పెళ్లి లో సహకారం అందించడం సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాద్యక్షునితో పాటు డీసీసీ నాయకులు యాదగిరి యాదవ్, నార్సింగి పట్టణ అధ్యక్షుడు రవీందర్, మండల కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, వుబ్బరిగల్ల రవీందర్, కిషన్, స్వామి, శంకర్ నాయక్,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.